ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

శనివారం 03, జూన్ 2023 16 పేజీలు



## వచ్చే దశాబ్ద కాలానికి ప్రణాళికలు..

# రూపొందిస్తాం

దశాబ్ది ఉత్సవాలను గర్వంగా, ఘనంగా జరుపుకుందాం

అభివృద్ధి, సంక్షేమంలో మేటీ

దశాబ్ద ఉత్సవంలో భాగంగా సాంస్కృతిక కార్యక్రమాలు ప్రారంభించిన మంత్రి

తెలంగాణకు ఏ రాష్ట్రంలో లేదు సాటి

తొమ్మిదేళ్ళ రాష్ట్ర ప్రగతి ప్రస్థానాన్ని విశ్లేషించిన రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్

ఖమ్మం : ప్రభాతవార్త

స్వరాష్ట్రం సిద్ధించిన తొమ్మిదేళ్ల కాలంలోనే అభివృద్ధి సంక్షేమ రంగాల్లో యావత్ భారతదేశం గర్వించే స్థాయికి తెలంగాణ రాష్ట్రం చేరుకుందని రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. రాష్ట్ర అవతరణ దినోత్సవ సంబరాల్లో భాగంగా లకారం ట్యాంక్‌బండ్‌పై తొలిరోజు వేడుకలను మంత్రి పువ్వాడ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇరుకైన, అస్థవ్యస్థంగా ఉన్న ఖమ్మం నగరాన్ని తెలంగాణ ప్రభుత్వం వచ్చాక దాదాపు రెండు వేల కోట్ల

2 లో..





## చరిత్రలో నిలిచిపోనున్న రాష్ట్ర అవతరణ..

# దశాబ్ది ఉత్సవాలు

-ఐటిడిఏ కార్యాలయంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలు

-రాష్ట్ర ప్రభుత్వం గిరిజనులకు చేసిన అభివృద్ధికి వివరించిన ఐటిడిఏ పీవో గౌతమ్‌పోట్రు

భద్రాచలం, ప్రభాతవార్త :

సుదీర్ఘ పోరాటాలు ఎందరో అమరుల త్యాగాలు ఫలితంగా తెలంగాణను 29వ రాష్ట్రంగా సాధించుకుని 9 వసంతాలు పూర్తి చేసుకుని

2లో...

-ప్రభుత్వ పథకాలు దక్కని రైతులు

-సాగుచేయని భూములకు వర్తిస్తున్న రైతుబంధు

-భూముల రికార్డులను తారుమారు చేసిన రెవెన్యూ అధికారులు

కాసులకు కక్కుర్తిపడిన అధికారులు

-ఒకే భూమిని బైనెంబర్లతో పలువురికి కేటాయింపు

# అయ్యో అన్నదాతలు



70యేండ్లకు పైబడి సాగుచేస్తున్నా రైతుబంధు రాని అభాగ్యులు

అశ్వాపురం, ప్రభాతవార్త

కాసులకు కక్కుర్తిపడి ఫీల్డ్ సర్వే చేయకుండా మండల రెవెన్యూ అధికారులు వ్యవహరించిన తీరుతో భూముల రికార్డులు తారుమారవడంతో పాటు 60-70యేండ్లకు పైబడి సాగుచేస్తున్న అన్నదాతలకు రైతుబంధు, రైతుబీమా వర్తించడంలేదనేది నగ్నసత్యం. రైతును రాజును చేయాలని, పెట్టుబడి సాయం

2 లో..






16లో..

## స్వేచ్ఛాయుత తెలంగాణ ఆవిష్కరించబడాలి : కూనంనేని




## అన్ని రంగాల్లో దూసుకెళ్తున్నాం

ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా



# చరిత్రలో గొప్ప వేడుకలుగా రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు

(మొదటి పేజీ తరువాయి..)

10వ వసంతంలోకి చేరుకోవడం జరిగిందని, నేటి నుండి 21 రోజుల పాటు జిల్లా కేంద్రాలతో పాటు మండలాలు గ్రామపంచాయతీలలో పండుగ వాతావరణంల తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు చరిత్రలో గొప్ప వేడుకలుగా నిలిచిపోనున్నాయని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి గౌతమ్‌పోట్రు అన్నారు. శుక్రవారం ఐటిడీఏ ఆవరణలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా పోలీసు వందనాన్ని స్వీకరించి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జాతీయ గీతాలాపన చేసిన అనంతరం సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ ద్వారా గిరిజనులకు అందిస్తున్న వివిధ పథకాల గురించి ఆయన వివరించారు. భద్రాద్రికొత్తగూడెం జిల్లా ఏజెన్సీ ప్రాంతంలోని ప్రాచీన సంస్కృతి సాంప్రదాయాలతో జీవిస్తున్న గిరిజనులు, అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలనే ఆశయంతో విద్యా, వైద్యం, ఇంజనీరింగ్, వ్యవసాయం, మౌళిక వసతులు, సాగునీరు, త్రాగునీరు, స్వయం ఉపాధి తదితర రంగాలలో సర్వతో ముఖాభివృద్ధికి కృషి చేసే ప్రక్రియలో తనకు అవకాశం కల్పించినందుకు ఎంతో సంతోషిస్తున్నానని, ముఖ్యంగా గిరిజన విద్యార్థిని, విద్యార్థుల సంక్షేమం కొరకు తెలంగాణ రాష్ట్రం ఏర్పడగానే ఆశ్రమ పాఠశాలలు, ఉన్నత ప్రాథమిక ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాలు, ప్రాథమిక పాఠశాలల, కళాశాలల వసతి గృహాలుగా 24, 587 మంది విద్యార్థిని, విద్యార్థులు విద్యనభ్యసిస్తు న్నారని, అలగే అంతర్జాతీయ స్థాయిలో క్రీడలలో పాల్గొనడానికి రెండు క్రీడా పాఠశాలలు కూడా నడుపుతున్నామని అన్నారు. ఈ సంవత్సరం 10వ తరగతి ఫలితాల్లో ఆశ్రమ పాఠశాలలో 77 శాతం వసతి గృహాలలో 60 శాతం, బెస్ట్ అవైలబుల్ స్కూల్స్‌లో 95శాతం రిజల్ట్ వచ్చిందని, 2022 -2023 ఆర్థిక సంవత్సరంలో 11,674 మంది విద్యార్థులు పోస్టుమెట్రిక్ 986 మంది, బెస్ట్ అవైలబుల్ స్కూల్ 265 మంది, విద్యార్థులకు ప్రీ మెట్రిక్ కొత్త పథకం కింద ఉపకార వేతనం విడుదల చేయడం జరిగిందని అన్నారు. గిరిజన విద్యార్థుల్లో చదువుతో పాటుగా క్రీడల యందు నైపుణ్యాన్ని పెంపొందించుకోవడానికి వివిధ రకాల క్రీడల్లో ప్రత్యేక శిక్షణ ఇప్పించుటకు కిన్నెరసాని, కాచనపల్లిలో క్రీడా పాఠశాలలు నెలకొల్పి రన్నింగ్, హైజంప్, లాంగ్ జంప్, ఖోఖో, కబడ్డీ, ఆర్చరీ, వాలీబాల్, క్రీడలను ప్రత్యేక నిపుణుల పర్యవేక్షణలో శిక్షణ ఇవ్వబడుతుందని అన్నారు. గిరిజన సంక్షేమ గురుకులాల్లో అప్ గ్రేడ్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలు, టీటీడబ్ల్యూఆర్ జూనియర్ కళాశాలలు, డిగ్రీ కళాశాలలు, మినీ గురుకులం, ఈఎంఆర్ఎస్, ఎస్‌వోఈ 27 కళాశాలలో విద్యార్థులు చదువుకుంటున్నారని, ఈ సంవత్సరం 10వ తరగతి ఫలితాల్లో 75.57 శాతం ఇంటర్మీడియట్‌లో 87.33 శాతం రిజల్ట్ వచ్చిందని అన్నారు. గత సంవత్సరం నవంబర్‌లో 6వ రాష్ట్ర స్థాయి గిరిజన గురుకుల క్రీడా పోటీలలో గిరిజన గురుకుల కళాశాలల బాలికలతో పాటు నాలుగు జోన్‌ల నుండి విద్యార్థులు పాల్గొనడం జరిగిందని, ఈ పోటీలలో మన జోన్ భద్రాద్రికొత్తగూడెం విద్యార్థులు ఓవర్ ఆల్ ఛాంపియన్‌షిప్‌ను కైవసం చేసుకోవడం జరిగిందని, ఈ విద్యా సంవత్సరంలో ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలలో భద్రాద్రికొత్తగూడెం జిల్లాలో గల గండుగులపల్లి పాఠశాలలో 30 మంది విద్యార్థులు అన్ని విభాగాలలో గెలుపొందడం జరిగిందని, అదేవిధంగా జాతీయ స్థాయిలో మన ఈఎంఆర్ఎస్ పాఠశాలలు చర్ల, పాల్వంచ, ములకలపల్లి, సింగరేణి పాఠశాల నుండి జాతీయ స్థాయిలో బెంగుళూరులో జరిగిన పోటీలలో ఉత్తమ ప్రతిభను కనపరిచి బహుమతులు గెలవడం జరిగిందని అన్నారు. ఐటీసీ ద్వారా అనేక మందికి యువతీ యువకులకు గ్రూప్ ఫోర్ ఎగ్జామినేషన్, 2014 నుండి వివిధ ఉపాధి, ప్రత్యేక ఉపాధి, స్వయం ఉపాధి కోర్సులలో శిక్షణ పొంది వివిధ ప్రైవేటు సంస్థలలో ఉద్యోగాలు చేస్తున్నారని అన్నారు. ఆర్థిక అభివృద్ధి పథకం ట్రైకార్ ద్వారా నిరుద్యోగ నిరుపేద గిరిజనులకు ఆర్థికంగా బలోపేతం చేయుటకు ఐటిడిఏ ద్వారా వివిధ పథకములను అమలుపరచడం జరుగుతున్నదని, ఆర్థికంగా బలోపేతం చేయుటకు ఐటిడిఏ ద్వారా వివిధ పథకములను అమలుపరచడం జరుగుతున్నదని, 2014 సంవత్సరానికి ముందు సబ్సిడీ కేవలం రూ.5వేల నుండి రూ.30వేల వరకు మాత్రమే ఉండేదని, కానీ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత సబ్సిడీ రూ.80వేల నుండి రూ.5లక్షల వరకు మంజూరు చేయడం జరుగుతుందని, ఈ పథకం ద్వారా 2014 సంవత్సరం నుండి ఇప్పటి వరకు 5523 యూనిట్లకు గాను రూ.51.37కోట్ల సబ్సిడీని గిరిజనులకు మంజూరు చేయడం జరిగిందని, అంతేకాకుండా గిరిజనులను పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దుటకు పూర్తి శిక్షణ ఇప్పించి ఎంఎస్ఎంఈ పథకములను ప్రాజెక్టు విలువ రూ.40లక్షల నుండి కోటి రూపాయల పరిశ్రమలు నెలకొల్పడం జరిగిందని, వీటికి గాను 40 శాతం నుండి 60 శాతం వరకు సబ్సిడీ ఇవ్వడం జరుగుతుందని, ఇప్పటి వరకు 32 ఎంఎస్ఎంఈ పథకములకు గాను రూ.2.60 కోట్ల సబ్సిడీ మంజూరు చేసి 192 కుటుంబాలకు జీవనోపాధి కల్పించడం జరిగిందని, అలాగే డ్రైవర్ ఎంపవర్మెంట్ ప్రోగ్రాం, గ్రామీణ రవాణా పథకం, సీఎం గిరి వికాస పథకం విద్యుదీకరణ, అభివృద్ధి పథకం ద్వారా గిరిజనులకు నిరుద్యోగ గిరిజన యువతకు, గిరిజన రైతులకు, గిరిజన గ్రామాలకు అనేక రకాల సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని అన్నారు. గిరిజన హస్తకళలో వెదురు వస్తువుల తయారీలో ప్రావీణ్యత కలిగిన 26 కొండరెడ్డి హస్తకళాకారులకు, రెండు కోయహస్తకళాకారులకు వ్యాపార అభివృద్ధి కొరకు మొత్తం 31.10లక్షల విలువలతో వారికి అవసరమైన పనిముట్లు, సామాగ్రి అందజేయడం జరిగిందని అన్నారు. 2021-22 ఆర్థిక సంవత్సరం నుండి అసిస్టెంట్ ఐటిడిఏ పథకం ద్వారా ప్రత్యేక నిధులు కేటాయించి గిరిజన ప్రాంతాలలో అవసరమైన పనులకు వినియో గించుటకు వెసులుబాటు కల్పించి, గిరిజన పాఠశాలల్లో, అంగన్‌వాడీ సెంట ర్లలో , సబ్ సెంటర్‌లలో ఆశ్రమ పాఠశాలలో, గురుకుల పాఠశాలలో, అత్య వసర పనులు చేపట్టడం జరిగిందని, త్రాగునీరు. రోడ్డుకు కూడా ఈ నిధులు కేటాయించడం జరిగిందని, ఏరియా హస్పిటల్‌లో ఆధునిక వసతుల కొరకు నిధులు వెచ్చించడం, శిథిలావస్థలో ఉన్న గిరిజన నర్సింగ్ స్కూల్ రిపేరు చేయడం జరిగిందని, ప్రొఫెషనల్ చదువు చదివే వారికి లాప్టాప్,ఇతర అవసరాలను ఆర్థిక సాయం చేయడం జరిగిందని అన్నారు. అటవీ హక్కుల గుర్తింపు చట్టం ద్వారా 2008 నుండి 2023 వరకు సబ్ డివిజన్ స్థాయి కమిటీ ద్వారా సిపార్సు చేయబడిన వ్యక్తి గత క్లైములు జిల్లా స్థాయి కమిటీ ఆమోదించబడినదవని కొత్తగూడెం డివిజన్,భద్రాచలం డివిజన్ 68490 వ్యక్తిగత ధరఖాస్తుల ద్వారా 219882.24 అటవీ హక్కు పత్రాలు జారీ చేయడం జరిగిందని, రైతు బంధు స్కీం ద్వారా ఏడాదికి ఎకరానికి రూ.10వేల చొప్పున 24219 దారులకు రూ.84కోట్లు వారి వ్యక్తిగత బ్యాంకు ఖాతాలకు జమ చేయడం జరిగిందని అన్నారు. ఇంజనీరింగ్ విభాగం ద్వారా మారుమూల గిరిజన గ్రామాలకు రోడ్ల సౌకర్యం, మౌళిక వసతులు, గ్రామపంచాయతీ భవనాలను, గురుకుల పాఠశాల నిర్మించడం, ఆశ్రమ పాఠశాలను మరమ్మత్తులు చేపట్టడం జరిగిందని, గిరిజనులు వైద్యం కొరకు సుదూర ప్రాంతాలకు వెళ్ళకుండా పీహెచ్‌సీలను అందుబాటులోకి తెచ్చామని, అన్ని పీహెచ్‌సీలలో వైద్యాధికారులు, సిబ్బంది అందుబాటులో ఉనాన్నరని, అత్యవసరాల కోసం 108, 102 సర్వీసులు, రోగనిర్ధారణ పరీక్షల కోసం పట్టణాలకు వెళ్ళఖు ండా తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ డయాగ్నస్టిక్స్ హబ్ సెంటర్‌లను జిల్లా హెడ్ క్వార్టర్‌లో ఏర్పాటు చేశారని, వీటిలో 57 రకాల రోగ నిర్ధారణ పరీక్షలకు ఉచితంగా అందుబాటులో ఉంచారని, రోగులు నమూనాలను పీహెచ్‌సీ పరిధిలో ఇవ్వడం జరుగుతుందని, హబ్ పరీక్షలు రిపోర్టులను సంబంధిత పీహెచ్‌సీలోని డాక్టర్‌లకు పంపించి గిరిజనులకు వైద్య చికిత్సలు చేయడం జరుగుతుందని అన్నారు. గతంలో పోల్చుకుంటే ప్రసవల సంఖ్య 60 శాతం వరకు పెరిగిందని, అంతేకాకుండా గర్భిణీ స్త్రీలు ప్రభుత్వ ఆసుపత్రులలో కాన్పు జరిగే విధంగా ప్రోత్సహిస్తూ మూడు బర్త్ వేటింగ్ హోమ్స్ ఏర్పాటు చేసి వీరికి ప్రభుత్వం నుండి కేసీఆర్ కిట్లను ఇవ్వడం జరుగుతుందని, ఇప్పటి వరకు 45,768 కేసీఆర్ కిట్లు పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. ఐటిడిఏ భద్రాచలం మొత్తం నాలుగు జిల్లాలో పరిధిలో 1060 చెరువులు ఏజెన్సీలలో కలవని, ఇందులో 310 చెరువులు ప్రస్తుతం ఉనికిలో ఉన్నటువంటి 56 సొసైటీల పరిధిలో ఉన్నాయని, ఈ 56 సొసైటీల పరిధిలో 2034 మంది గిరిజన మత్స్యకారులు పూర్తిస్థాయి హక్కులు కలిగి చేపల వేట వృత్తి ద్వారా జీవనోపాధి పొందుతున్నారని, దీనికి అదనంగా 689 గిరిజన మత్స్యకారులతో కూడిన 30 సొసైటీలను రిజిస్ట్రేషన్ కోసం కమీషనర్ కార్యాలయానికి పంపించడం జిరగిందని, వీటికి అదనంగా జిల్లా పరిధిలో మత్స్యకారులకు చేపల వేటవృత్తిలో శిక్షణ ఇప్పిం చుటకు పనిముట్లు సమకూర్చుడానికి ఐటిడిఏ భద్రాచలం నుండి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మత్స్యకారులకు రూ.3లక్షల 13వేల ఆర్థిక సహాయం అందించడం జరిగిందన్నారు. గిరిజన సహకార సంస్థ ద్వారా డివిజన్ పరిధిలో 113 డీఆర్డిపోలు, 36 సబ్ డిపోలు, పసుపు, కారం శుద్ధి కర్మాగారం, పెట్రోల్ బంకులు 6 ద్వారా గిరిజన కార్డు హోల్డర్‌లకు గిరిజన సంక్షేమ వసతి గృహాలకు నిత్యావసర వస్తువుల సరఫరా జరుగుతుందని అన్నారు. గిరిజనుల అభివృద్ధి కోసం ఐటిడిఏ ద్వారా ప్రభుత్వం ప్రవేశపెట్టే అన్ని పథకాలు గిరిజన కుటుంబాలకు అందించి వారి జీవనోపాధి పెంపొందిం చుకునే విధంగా కృషి చేస్తామని తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్స వాలను వేడుకలలో భాగంగా ఈ నెల 17న తెలంగాణ గిరిజన సంబురాలు కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని ఈ వేడుకలను విజయవంతం చేయాలని కోరుకుంటూ ఈ వేడుకలను విచ్చేసిన ప్రజాప్రతినిధులకు, అతిధులకు, విద్యార్థిని, విద్యార్థులకు, సిబ్బందికి, ఆర్థిక శుభాభినందనలు తెలియజేస్తున్నానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ ఇంచార్జ్ ఏపీవో గురుకులం, డీడీ ట్రైబల్ వెల్ఫేర్ డేవిడ్ రాజ్, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ తానాజీ, ఏవో భీమ్, డీఎంజీసీసీ విజయ్ కుమార్, ఏడీ అగ్రికల్చర్ భాస్కర్, ఎస్‌వో సురేష్‌బాబు, ఉద్యానవన అధికారి అశోక్‌కుమార్, డీటీఆర్‌వోఎఫ్ఆర్ శ్రీనివాస్, డీఎస్‌వో ప్రభాక ర్‌రావు, మేనేజర్ ఆదినారాయణ, ఏసీఎంవో రమణయ్య, ఊటిడీవో నర్సిం గ్రావు, జేడీఎం హరికృష్ణ, వివిధ విభాగాలకు చెందిన పర్యవేక్షకులు, ఉద్యోగులు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అయ్యో అన్నదాతలు

(మొదటి పేజీ తరువాయి..)

అందించాలనే సంకల్పంతో రైతు సాగుచేసే ప్రతి కుంటా భూమికి రైతుబంధు,రైతుబీమా వర్తింపజేస్తామని సాదాబైనామాల భూములకు పట్టాదారు పాసు పుస్తకాలు అందజేస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ 2017లో భూముల సమగ్రసర్వే పేరుతో 100రోజుల ప్రణాళికతో రెవెన్యూ అధికారులు పనిచేయాల్సింది కార్యాలయాలలో కాదు గ్రామాలలో తిరిగి సర్వేచేయాలని ఆదేశించడంతో,అప్పుడు నిర్వహించిన రెవెన్యూ సదస్సులకు రైతుల నుండి కుప్పలు తెప్పలుగా దరఖాస్తులు వచ్చాయి. రెవెన్యూ అధికారులు ఆ దరఖాస్తులను పరిగణనలోకి తీసుకోకుండా అడంగల్ పహానీలో వున్నవి మాత్రమే ఉన్నతాధికారులకు నివేదించడంతో మొదటివిడత తెలంగాణ పట్టాదారు పాసుపుస్తకాలు జారీ అయిన వారికే 2018వానాకాలం తొలివిడుత రైతుబంధు సొమ్ములు రైతుల ఖాతాలలో జమ అయ్యాయి. 2020లో రెండవవిడుత దరఖాస్తు చేసుకున్న సాదాబైనామా వాళ్ళకు నేటివరకు అతీగతీ లేదు. రెవెన్యూ అధికారుల అవినీతికి ఉదాహరణగా 190/411ఒక వ్యక్తిపేరు మీద 50సంవత్సరాల నుండి అసైన్‌మెంట్ పట్టావుంటే సాదాబైనామా రిజిస్ట్రేషన్ల సమయంలో కాసులకు కక్కుర్తిపడి అదేనెంబర్‌కు 190/411/1, 190/411/2, 190/411/3, లేదా 190/411/అ, 190/411ఆ, 190/411/ఇ,190/411/ఈ, పేరుతో కేటాయించి ఒరిజనల్‌గావున్న వారిని లేకుండా చేశారు. దీంతో అసలురైతు నష్టపోగా, లంచాలు ఇచ్చినవారికి పాసుపుస్తకాలు వచ్చాయి. యేండ్ల తరబడి సాగుచేసుకుంటున్న భూముల సర్వేనెంబర్లను ఇటీవల సాగులోకొచ్చిన,లంచాలిచ్చిన రైతులకు బదిలీచేశారు. ఒక్క నెల్లిపాక రెవెన్యూ పరిధిలోనే వందలమంది రైతులు సాగుచేస్తూ, రైతుబంధు నోచుకోవడంలేదంటే అతిశయోక్తికాదు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి పట్టాలుపొందని రైతుల భూములను సర్వేచేసి అసైన్‌మెంట్ పట్టాలు ఇప్పించవలసిందిగా భద్రాద్రికొత్తగూడెం జిల్లా కలెక్టర్‌ను నెల్లిపాక రెవెన్యూ పరిధిలోని అన్నదాతలు డిమాండ్ చేస్తున్నారు.

**సర్గం చంద్రయ్య,రైతు,మల్లెలమడుగు :**

70యేండ్ల క్రితం మల్లెలమడుగు ఊరు పుట్టినపుడు ఎకరం10 కుంటల భూమిని కొనుక్కొని అప్పటినుండి గతసంవత్సరం వరకు ధాన్యం సాలీనా రెండుపంటలు పండించాను. పట్టాల విషయం తెలి యక, ఆర్థికస్థోమత లేక పట్టా చేయించుకోలేకపోయాను. గతంలో కలెక్టర్‌ను రెండు మూడు సార్లు కలిశాము. తహశీల్దార్‌కు అసై న్ మెంట్ పట్టాలివ్వమని చెపుతామన్నారు. ఇంతవరకూ అతీగతీ లేదు.

**మాదిరెడ్డి వెంకటరెడ్డి,మొండికుంట :**

నెల్లిపాక రెవెన్యూపరిధిలో గత 60సంవ్స తరాల నుండి సర్వే నెంబర్ 190/76మా అమ్మగారైన ధనమ్మ పేరుతో 0.38 కుంటల మాగాణిభూమి ఉండేది. అడంగల్ పహానీలో వున్నది. ధరణి వెబ్‌సైట్ వచ్చాక ఆ నెంబర్‌లో వేరే వాళ్ళున్నా రు. అదేనెంబర్‌కు బై నెంబర్ వేసి అనేకమందికి పాసుపుస్తకాలు జారీ చేశారు. పలుమార్లు అధికా రులను కలిసినా ప్రయోజనం లేకుండాపోయింది. సామా క్రిష్ణకు మారి, మహిళా రైతు, రామచంద్రాపురం. నెల్లిపాక రెవెన్యూ పరిధిలోని కట్టుకాలువ కింద నా భర్త మల్సూర్‌రెడ్డి పేరుతో సర్వేనెంబర్ 190/508లో రెండు ఎకరాల మాగాణి భూమి ఉండేది. అది నాపేరుతో మార్చేం దుకు అనేకసార్లు రెవెన్యూ అధికా రులను కలిశాను. సాదాబైనామాలో దర ఖాస్తు చేసుకున్నా అధికా రులు ఇప్పుడు కావు అంటున్నారు. అసైన్‌మెంట్ పట్టాలిచ్చినా రైతు బంధుతో ఆర్థికంగా కొంత వెసులుబాటు వుంటుందని తాపత్రయం.

# వచ్చే దశాబ్ద కాలానికి ప్రణాళికలు రూపొందిస్తాం

(మొదటి పేజీ తరువాయి..)

రూపాయల నిధులతో అన్ని వసతులు, సౌకార్యాలు కల్పించుకున్నామని, గొంగళి పురుగులా ఉన్న ఖమ్మంను సీతాకోక చిలుకలా మార్చుకున్నామని అన్నారు. ఖమ్మం నగరంలో ఒకప్పుడు కనీసం త్రాగడానికి నీళ్లు లేక తీవ్ర ఇబ్బందులు పడ్డ రోజులు నాకు బాగా గుర్తున్నాయని ప్రతి రోజు త్రాగునీటి ట్యాంకర్లు గల గల అంటూ రోడ్లపై తిరుగుతుండేవని, కానీ నేడు మిషన్ భగీరథ పథకం ద్వారా నగరంలో దాదాపు 45 వేల నల్లాల ద్వారా ఇంటింటికి స్వచ్ఛమైన త్రాగునీరు అందిస్తున్నామని, వాటర్ ట్యాంక్‌ల అవసరమే లేకుండా పోయిందని పేర్కొన్నారు. మన ఖమ్మంను సొంత ఇల్లు వలే స్వచ్ఛంగా, సుందరంగా మలుచుకున్నామని, అది కేవలం బీఆర్ఎస్ ప్రభుత్వం వల్లే సాధ్యమైందని వివరించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉండటం వల్లే ఇంత పెద్ద ఎత్తున నిధులు రావడం వల్లే మురికి కూపంగా ఉన్న ఖమ్మం నేడు రాష్టంలోని అనేక జిల్లాలకు ఆదర్శంగా నిలిచిందని, ఇంతటి ప్రగతి కేవలం బీఆర్ఎస్ ప్రభుత్వం వల్లే సాధ్యమైందని, అందుకే ప్రజల ఆశీర్వదంతో మళ్లీ ముఖ్యమంత్రిగా కేసీఆరళ్ హ్యాట్రిక్ సాధించబోతున్నారని స్పష్టం చేశారు. రాష్ట దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో తెలంగాన రాష్టం దేశంలోనే మేటిగా నిలిచిందని, దేశ వ్యాప్తంగా ఏ ఒక్క రాష్టం కూడా తెలంగాణకు సాటి రాదని తెలిపారు. తొమ్మిదేళ్ళ రాష్ట ప్రగతి ప్రస్థానాన్ని ఈ సందర్భంగా మంత్రి వివరించారు. రాష్టంలో పుష్కలంగా సాగునీటి సౌకర్యం వల్లే రాష్టంలో మాగాణం రెండు కోట్ల ఎకరాలకు చేరుకుందని, అదనంగా కోటి ఎకరాలకు సాగునీరు అందించడం రికార్డు అని, వ్యవసాయానికి రైతులకు ఉచిత విద్యుత్ ఇస్తున్నట్లు తెలిపారు. రైతుబంధు, రైతుభీమా రైతుల భవిష్యత్‌కు బాటలు వేశాయని అన్నారు. రాష్టంలో 1,002 ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీ గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేశామని, తెలంగాణ రాష్టం ఏర్పాటుకు ముందు కేవలం 298 గురుకులాలు మాత్రమే ఉండేవని పేర్కొన్నారు. వైద్య, ఆరోగ్యంలో రాష్టం గణనీయమైన ప్రగతి సాధించిందని, కేసీఆర్ కిట్, కేసీఆర్ న్యూట్రిషన్ కిట్, డయాగ్నస్టిక్ సెంటర్‌స, బస్తీ దవాఖానాలు, 33 మెడికల్ కాలేజీలు, వైద్యుల నియామకాలు, మౌళిక సదుపాయాల ఏర్పాటు, ప్రభుత్వ ఆసుపత్రుల నిర్వహణను మెరుగుపరచడం వంటి అనేక పురోగతిని సాధించామని తెలిపారు. నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేస్తున్న ఏకైక రాష్టం తెలంగాణ మాత్రమేనని, రాష్టంలో రెప్పపాటు అంతరాయం లేకుండా నేడు విద్యుత్ సరఫరా సాగుతోనదని తెలిపారు. వివిధ వర్గాలకు పెన్షన్లు ఇస్తూ, పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తూ రాష్టం సంక్షేమ బాటలో పయనిస్తోందని తెలిపారు. అన్ని రంగాల్లో సమగ్ర అభివృద్ధిని సాధిస్తూ ప్రణాళికా బద్ధంగా రాష్టం పురోగతి సాధిస్తోందని, గడిచిన తొమ్మిదేళ్ళ అనుభవాలతో రాన్ను పదేళ్ల కాలనికి ప్రణాళికలు రూపొందించి తెలంగాణ రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి పథంలో తీసుకెళ్తామని మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ వివరించారు. ఖమ్మం నగరంలో చేపట్టిన అనేక అభివృద్ధి పనులపై చిత్రీకరించిన నాడు నేడు వీడియోను మంత్రి ఆవిష్కరించారు. ట్యాంక్‌బండ్‌పై వివిధ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్స్‌లను ప్రారంభించి సందర్శించారు. ఈ సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. చిన్నారులు పలు నృత్యాలతో, కళారూపాలతో అలరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ తాతా మధు, మేయర్ పునుకొల్లు నీరజ, జిల్లా కలెక్టర్ విపి గౌతమ్, అదనపు కలెక్టర్‌లు స్నేహలత మొగిలి, మధుసూదన్, పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్. వారియర్, మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి, సుడా చైర్మన్ బచ్చు విజయ్‌కుమార్, కార్పొరేటర్లు పాల్గొన్నారు.

# సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం

### అవకాశవాద పార్టీలకు బుద్ధి చెప్పి కాంగ్రెస్‌ను ఆశీర్వదించాలి

కామేపల్లి, జూన్ 2 ప్రభాతవార్త: కామేపల్లి మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కొత్త లింగాల క్రాస్ రోడ్‌లో శుక్రవారం జాతీయజెండాను ఆవిష్కరణ చేసిన అనంతరం తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం కార్యక్రమాన్ని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి రాంరెడ్డి గోపాల్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి, జడ్పీటీసీ సభ్యులు, ఇల్లందు నియోజకవర్గ నాయకులు బానోత్ వెంకటప్రవీణ్‌కుమార్‌నాయక్ మాట్లాడుతూ....60ఏళ్ళ కల, 1200మంది విద్యార్థుల బలిదానాలను చూసి చలించి తెలంగాణ రాష్ట్రం కలను సాకారం చేసిన తల్లి సోనియాగాంధీ అని ఆమె చేసిన మేలును తెలంగాణ ప్రజలు ఎప్పుడు మరువబోమని అన్నారు. తెలంగాణ వస్తే రాష్ట్రానికి కాపలా కుక్కలాగా ఉంటా అన్న కేసీఆర్ తెలంగాణ ఇస్తే తన పార్టీని కాంగ్రెస్‌లో విలీనం చేస్తానని నమ్మబలికి తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని సోనియా గాంధీని మోసం చేసిన మాయల మాంత్రికుడు కేసీఆర్ అని అన్నారు. రాష్ట్రం అభివృద్ధి పథంలో నడుస్తున్నప్పుడు రూ.5లక్షల కోట్ల అప్పు ఏలా అయ్యింది...? మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ, కాళేశ్వరం ప్రాజెక్టులలో కమిషన్‌ల రూపంలో రూ.వేల కోట్ల అవినీతి, పేపర్ లీకేజీలతో నిరుద్యోగుల జీవితాలలో చీకటి నింపి, పంట నష్టాలకు పరిహారమే లేకుండా చేసి విలువైన ప్రభుత్వ భూములను అమ్మేసి, ధరణి పోర్టల్‌తో భూములను కాజేసి, రిజిస్ట్రేషన్ ధరలు పెంచి, మద్యం ధరలు పెంచి, రాష్ట్రాన్ని అప్పులతో నాశనం చేసిన విధానాలను కాంగ్రెస్ పార్టీ తరపున ప్రజల్లోకి తీసుకువెళ్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనారాయణ, ఎంపీటీసీలు రాంరెడ్డి జగన్నాథరెడ్డి, నల్లమోతు లక్ష్మయ్య, మాలోత్ శంకర్‌నాయక్, ఉప సర్పంచ్‌లు అజ్మీర అర్జున్, బానోత్ బాబు, సీనియర్ నాయకులు భూక్యా లాలు, యూత్ అధ్యక్షులు దేవండ్ల రామకృష్ణ, కిసాన్ సెల్ అధ్యక్షులు వరికోళ్ళు సైదులు, ఆలోత్ మోహన్, గ్రామ శాఖ అధ్యక్షులు చెరుకుమళ్ళ బుచ్చయ్య, భూక్యా బాలు, నల్లమోతు వెంకటనర్సయ్య, ముచ్చర్ల గ్రామ శాఖ అధ్యక్షులు దాసరి శ్రీను, నల్లమోతు మురళి, కొర్ర రాములు, కమటం వెంకటేశ్వర్లు, కమటం వీరయ్య, తోటకూరి శ్రీను, చామంతుల విశ్వనాథం, ఎరుకల రమేష్, యువజన కాంగ్రెస్ నాయకులు ఆలోత్ శివ, అజ్మీర రమేష్, మాలోత్ బావుసింగ్, మాలోత్ ప్రేమ్‌కుమార్, లావుడ్యా వినోద్, గోపి తదితరులు పాల్గొన్నారు.





# నేరాలు-దారుణాలు

## విద్యుత్ శాఖ నిర్లక్ష్యానికి ఆవు మృతి

కారేపల్లి,ప్రభాతవార్త, జూన్ 2

సింగరేణి మండలం గాంధీనగర్‌కు చెందిన రైతు కుంజా సత్యంకు చెందిన ఆవు శుక్రవారం విద్యుత్ శాఖ నిర్లక్ష్యం కారణంగా షాక్‌కు గురై మృతి చెందింది. ఉదయం సమయంలో ఆవులను మేతకు వదిలిపెట్టగా గాదెపాడువెళ్లే రహదారి మార్గం పక్కన వ్యవసాయ బావుల కోసం ఏర్పాటుచేసిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఎత్తు తక్కువగా ఉండటంతోపాటు చుట్టూ రక్షణ వలయం లేకపోవడంతో గడ్డి కోసం వెళ్లిన ఆవు విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందిందని రైతు సత్యం ఆవేదన వ్యక్తం చేసారు రూ 40వేలు విలువ చేసే ఆవు మృతికి విద్యుత్ శాఖ నిర్లక్ష్యం కారణంగానే నష్టం జరిగిందని విద్యుత్ శాఖ ద్వారా నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తున్నారు ఇటీవల కాలంలో సింగరేణి మండలంలో పలు ప్రాంతాలలో విద్యుత్ శాఖ అధికారులు విధుల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తున్న కారణంగానే విద్యుత్ షాక్‌కు గురౌతున్నట్లు తెలుస్తుంది. 20 రోజుల వ్యవధిలో సుమారు పదికి పైగా బర్రెలు, ఆవులు, ఎద్దులు మృతిచెందాయి. ప్రమాదాలు జరుగుతున్నా పట్టించుకోని విద్యుత్ శాఖ తీరుపై సర్వత్రా విమర్శలు వినవస్తున్నాయి.

## రాష్ట్ర అవతరణ దినోత్సవం

కల్లూరు, జూన్ 02, ప్రభాతవార్త

కల్లూరు మండల పరిధిలోని గ్రామపంచాయితీల ఆవరణలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను సర్పంచ్‌లు, అధికారులు శుక్రవారం ఆవిష్కరించారు. అనంతరం తెలంగాణ అమరవీరులకు నివాళులర్పించారు. పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై రఘు, ఎస్సీ వసతి గృహంలో స్టాలిన్, గ్రామపంచాయితీ కార్యాలయంలో సర్పంచ్ నీరజ, పంచాయితీ కార్యాలయంలో రాంబాబు, ప్రభుత్వ ఆసుపత్రిలో



వైద్యులు లవన్‌కుమార్, నవ్యకాంత్, విద్యుత్‌శాఖ కార్యాలయంలో గణేష్, పెద్దకోరుకొండి, విద్యుత్ కార్యాలయంలో తిరుపతయ్య, చెన్నూరు ఆసుపత్రిలో తబసుం, స్త్రీ శక్తి భవనంలోఉపోదయ మండల సమైఖ్య అధ్యక్షురాలు, రైతు వేదికలో ఏఓ రూప, ఎంపిపి కార్యాలయంలో ఎంపిపి బీరవల్లి రఘు, సొసైటీ కార్యాలయంలో లక్ష్మణరావు, పశువైద్య కార్యాలయంలో మమత, తహశీల్దార్ కార్యాలయంలో బాబ్జి ప్రసాద్, మార్కెట్ కమిటీ కార్యాలయంలో కిరణ్, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఆనంద్ కుమార్, ఎన్‌ఎస్‌పి ఎస్ఈ కార్యాలయంలో అప్పల్నాయుడు, ఈఈ కార్యాలయంలో లక్ష్మణరావు, ఐసిడిఎస్ డిఎస్ కార్యాలయంలో కృష్ణ కుమారి, బిసి వసతి గృహంలో రామారావు, ఎస్టీ వసతి గృహంలో విజయనిర్మల, గురుకులంలో శ్రీలక్ష్మి, ఆర్డిఓ కార్యాలయంలో సీహెచ్. సూర్యనారాయణ జాతీయ జెండాలను అమరవీరులకు నివాళులర్పించారు.

# తల్లాడలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు







తల్లాడ, జూన్ 02, ప్రభాతవార్త

తల్లాడ మండలంలో శుక్రవారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. మండల పరిషత్ వద్ద ఎంపిపి దొడ్డా శ్రీనివాసరావు, సొసైటీ వద్ద చైర్మన్ రెడ్డెం వీరమోహన్‌రెడ్డి, రైతు వేదిక వద్ద ఏఓ యండి. తాజుద్దీన్, తహశీల్దార్ కార్యాలయం వద్ద శ్రీలత, బస్వాపురంలో సూరంపల్లి లక్ష్మీనారాయణ, తల్లాడలో పొట్టేటి సంధ్యారాణి, అన్నారుగూడెంలో మారెళ్ళ మమత, గోపాలపేటలో నల్లమోతు మోహన్‌రావు, కోఆపరేటివ్ బ్యాంక్ వద్ద మేనేజర్ రమ్యశ్రీ జెండాలు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎండిఓ బి. రవీంద్రారెడ్డి, డిప్యూటి తహశీల్దార్ ఏ. వనజ, సొసైటీ సీఈఓ కె. నాగబాబు, ఈఓ వై. సువర్ణ ఉమ పాల్గొన్నారు.

## దీక్ష దివాస్‌ను జయప్రదం చేయండి



తల్లాడ, జూన్ 02, ప్రభాతవార్త

ప్రజల ఆకాంక్షలు నెరవేర్చాలని జూన్ 2వ తేదీ నుండి 12వ తేదీ వరకు జరిగే దీక్ష దివాస్‌ను జయప్రదం చేయాలని సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్‌కె. లాల్‌మియా, ఐఎఫ్‌టియూ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు డి. శ్రీనివాసరావులు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. శుక్రవారం తల్లాడలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అమరవీరులను స్మరించుకుంటూ జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. దీక్షా దివాస్ సందర్భంగా అన్ని మండలాల్లో, గ్రామాలలో దీక్షలు, ప్రదర్శనలు నిర్వహించాలని, దీనిలో ప్రజలందరూ భాగస్వామ్యం అయి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘ నాయకులు డి. ఏసు, గోపాలకృష్ణ, సుధాకర్‌రావు, వెంకటేశు, కృష్ణ, గోపాలరావు, నరసారావు, యాకూబ్ సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా దశాబ్ది వేడుకలు

బోనకల్ ప్రభాతవార్త: మండలంలో దశాబ్ది వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. తెలంగాణ అమరవీరుల స్థూపానికి పూలమాలలు వేశారు. ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తహసిల్దార్ కార్యాలయం వద్ద టి.శ్వేత, ఎంపీడీఓ కార్యాలయం వద్ద వేణుమాధవ్, పోలీస్ స్టేషన్ వద్ద ఎస్ఐ టి.కవిత, మండల కేంద్రంలోని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల వద్ద జాతీయ జెండాను ఎగరవేశారు.

## ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



పెనుబల్లి, జూన్ 02, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ అవతరణ దినోత్సవం సందర్భంగా శుక్రవారం మండలంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. పెనుబల్లి మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి లక్కినేని అలేఖ్య, తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ రమాదేవి, వియం. బంజర్ స్టేషన్‌లో రూరల్ సీఐ హనూక్ జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ 22 రోజుల పాటు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాలు జరుగుతాయని, వాటిని విజయవంతం చేయాలని కోరారు. ఎంపిడిఓ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో జట్పిటిసి చెక్కిలాల మోహన్‌రావు, కల్లూరు ఎఎంసి చైర్మన్ చెక్కిలాల లక్ష్మణరావు, ఎంపిడిఓ మహాలక్ష్మి, స్థానిక సర్పంచ్‌లు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

## సోనియాగాంధి చిత్రపటానికి క్షీరాభిషేకం

బోనకల్ ప్రభాతవార్త: రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా సోనియా గాంధీ చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ కృతజ్ఞతలు తెలుపుతూ పీసీసీ సభ్యులు పైడిపల్లి కిషోర్‌కుమార్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గాలి దుర్గారావు ఆమె చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. రాష్ట్ర ప్రజల ఆకాంక్షలు నెరవేర్చిన సోనియా గాంధీ ఆశయాలకు అనుగుణంగా రానున్న రోజుల్లో సోనియా గాంధీకి కృతజ్ఞతగా 2024లో ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీని ఆదరించి అధికారంలోకి తీసుకురావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కర్నాటి రామకోటేశ్వరరావు, గూగులోత్ రమేష్, మరీదు శ్రీను, సర్పంచ్ మల్లార్రపు రవి, మారుపల్లి ప్రేమ్ కుమార్, కందుల పాపారావు, శరత్, భద్రునాయక్, చింతేట్ సురేష్ పాల్గొన్నారు.

## రైతు దినోత్సవ వేడుకలను జయప్రదం చేయండి

తల్లాడ, జూన్ 02, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నేడు తల్లాడ మండలంలోని తల్లాడ, మల్లవరం, అన్నారుగూడెం, బిల్లుపాడు, నూతనకల్, రామానుజ వరం, మిట్టపల్లి (పినపాక), కుర్నవల్లి రైతు వేదికల వద్ద రైతు దినోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నట్లు ఏఓ యండి. తాజుద్దీన్ ఒక ప్రకటనలో తెలిపారు. రైతు సోదర సోదరీ మణులు, ప్రజాప్రతినిధులు, రైతుబంధు సమితి సభ్యులు, అనుబంధ శాఖల చైర్మన్లు, వైస్ చైర్మన్లు, ఆత్మ కమిటీ సభ్యులు, పిఎసిఎస్ ప్రెసిడెంట్లు, డైరెక్టర్లు, అధికారులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

IndusInd Bank - CFD
LIGHT COMMERCIAL VEHICLES FOR SALE
ASHOK LEYLAND DOST LS
2019 MODEL -TS28TA1011
Cell:7338930766
#6-1-44/1, Vdo's Colony, Khanapuram
Haveli,Grama Panchayathi Office Road,
Khanapuram, Khammam




## మహిళ రెజ్లర్లకు మద్దతుగా కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



మహిళ రెజ్లర్లపై లైంగిక వేధింపులకు పాల్పడిన డబ్ల్యూఎఫ్ఐ అధ్యక్షుడు, బిజేపీ ఎంపీ బ్రిజ్‌భూషన్ కరణ్‌సింగ్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సీపీయం అనుబంధం తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో మండల పరిధిలోని ములకపాడు సెంటర్‌లో బ్రిడ్జిభూషణ్‌దిష్టిబొమ్మ, కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను శుక్రవారం దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు యలమంచి వంశీకృష్ణ మాట్లాడుతూ .. అంతర్జాతీయంగా పథకాలు సాదించి దేశానికి గౌరవాన్ని ప్రతిష్టతను తెస్తున్న ఒలంపిక్ పథక విజేతలతో సహా అగ్రశ్రేణి క్రీడాకారులకు ప్రభుత్వం న్యాయం చేయాలని, శాంతియుతంగా ఆందోళన చేస్తున్న మళ్ళయోదులను రోడ్లపై ఈడ్చుకుంటూ అరెస్టు చేయడం హేయమైన చర్య అని ఆయన ఖండించారు. ఆరోపణలు ఎదుర్కొంటున్న బిజేపీ ఎంపీపై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం, కేంద్ర ప్రభుత్వ ధ్వంద వైఖరిని నిదర్శనమని ఆయన ఎద్దేవా చేశారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘ నాయకులు బొల్లి సత్యనారాయణ, కొడాలి లోకేష్‌బాబు, యలమంచి శ్రీనిబాబు, ఎం.డీ.భేగ్, కల్లూరి శ్రీను, గుడ్ల తాతారావు, నాగిరెడ్డి, సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం

**-వివిధ పార్టీల ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా దుమ్ముగూడెం మండలంలోని పలు ప్రభుత్వ కార్యాలయాలు వివిధ రాజకీయ పార్టీ కార్యాలయాల వద్ద జాతీయ జెండాను ఎగురవేసి ఆవిర్భావ దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. దుమ్ముగూడెం మండల పరిషత్ కార్యాలయం, మండల రెవెన్యూ కార్యాలయం, దుమ్ముగూడెంలో ఉన్న పీహెచ్‌సీలు, గ్రామపంచాయతీ కార్యాలయాలు వద్ద జాతీయ జెండాను ఎగురవేశారు. లక్ష్మీనగరంలోని టీఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద, కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఎగురవేసి ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, వివిధ పార్టీ నాయకులు, ఉద్యోగస్తులు, ప్రజలు పాల్గొన్నారు.



# ఆదివాసీ సర్పంచ్‌ను అయిన నాకు అవమానం

**-పర్ణశాల సర్పంచ్ తెల్లం**

**వరలక్ష్మి ఆరోపణ**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

తెలంగాణ ఆవిర్భావం దినోత్సవం సందర్భంగా పర్ణశాల గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద తనతో జెండా ఆవిష్కరణ చేయించుకుండా వార్డుమెంబర్‌తో జెండా ఆవిష్కరింపజేసి గ్రామపంచాయతీ కార్యదర్శి గాదె ప్రసాదరెడ్డి ఆదివాసీ సర్పంచ్‌ను అయిన నన్ను అవమానించారని పర్ణశాల గ్రామపంచాయతీ సర్పంచ్ తెల్లం వరలక్ష్మి శుక్రవారం ఒక ప్రకటనలో ఆరోపించారు. పంచాయతీరాజ్ చట్టం ప్రకారం 2018లో ఏజెన్సీ ప్రాంతమైన పర్ణశాలలో మహిళ రిజర్వేషన్ ద్వారా సర్పంచ్‌ను అయ్యానని, కుల అహంకార వేధింపుతో గ్రామపంచాయతీ



కార్యదర్శి వల్ల తనకు తీవ్ర అవమానం జరిగిందని సెక్రటరిపై ప్రభుత్వ పరంగా చర్యలుతీసుకోవాలని ఆమె డిమాండ్ చేసింది.

**-సర్పంచ్ ఆరోపణలలో వాస్తవం లేదు : కార్యదర్శి ప్రసాదరెడ్డి**

పర్ణశాల గ్రామపంచాయతీ సర్పంచ్ తెల్లం వరలక్ష్మి తనపై చేసిన ఆరోపణలలో వాస్తవం లేదని తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని సర్పంచ్ ఆధ్వర్యంలో నిర్వహించాల్సి ఉండగా ఆమె ఏమీ పట్టించుకోకపోవడంతో జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి అన్ని ఏర్పాటు చేసి సర్పంచ్ తెల్లం వరలక్ష్మికి ఆహ్వానం పంపించామని, చరవాణి ద్వారా కూడా తెలియపరిచామని, ఆమె మనస్సులో ఏదో పెట్టుకుని జెండా ఆవిష్కరణకు రాకపోవడం ఆమె వ్యక్తిగత నిర్ణయమని, జెండా ఆవిష్కరణ సమయానికి సర్పంచ్ రాకపోవడంతో హాజరైన వార్డు మెంబర్‌లలో వయస్సు రీత్యా పెద్దవారైనా మహిళా వార్డుమెంబర్‌తో జెండా ఆవిష్కరణ చేయించామని దీనిలో తన తప్పేమి లేదని, సర్పంచ్‌ను ఎటువంటి అవమానానికి గురి చేయలేదని పంచాయతీ కార్యదర్శి ప్రసాదరెడ్డి ప్రభాతవార్త వివరణ ఇచ్చారు.

## ఆంధ్రలో దుమ్ముగూడెం మండల యువతీ అనుమానాస్పద మృతి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండల పరిధిలోని మహదేవపురం గ్రామానికి చెందిన మడివి వరలక్ష్మి (24) అనే యువతి అనుమానాస్పద స్థితిలో ఆంధ్రలోని మారేడుమిల్లి ప్రాంతంలో మృతిచెందింది. మృతురాలు బంధువులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి .. దుమ్ముగూడెం మండలం మహదేవపురం గ్రామానికి చెందిన మడివి వరలక్ష్మి టీటీసీ చదువు పూర్తి చేసి ఇంటి వద్దనే ఉంటుంది. గత నెల రోజుల క్రితం కుటుంబసభ్యులకు తెలపకుండా ఇంటి వద్ద నుండే ఎక్కడికో వెళ్ళి పోయింది. దీంతో కుటుంబసభ్యులు తమ బంధువుల ఇంటి వద్ద చుట్టుగ్రామాలల్లో వెతకసాగారు. కానీ ఆమె జాడ తెలియరాలేదు. ఇదిలా ఉండగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రంపచోడవరం సమీపంలోని మారేడుమిల్లి ప్రాంతంలో మృతిచెందినట్లు కుటుంబసభ్యులకు సమాచారం అందింది. మృతురాలు వరలక్ష్మికి మారేడుమిల్లి ప్రాంతంలోని ఒక యువకుడితో పరిచయం ఏర్పడి ఇంట్లో ఎవరితో చెప్పకుండా అతడితో వెళ్ళినట్లు సమాచారం. ఆమె అనుమానాస్పద మృతితో కుటుంబసభ్యులు, గ్రామస్తులు మారేడుమిల్లి ప్రాంతానికి తరలివెళ్ళారు.

## అత్యుత్తమంగా విధులు నిర్వహించిన సిబ్బందికి ప్రశంసాపత్రం అందజేత

**-అభినందించి ప్రశంసాపత్రాన్ని**

**అందించిన కార్యనిర్వహణాధికారి రమాదేవి**

భద్రాచలం, ప్రభాతవార్త :

ఈ నెల 2వ తేదీ నుండి 22వ తేదీ వరకు జరుగుతున్న తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ధి ఉత్సవాలలో భాగంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా జాతీయ పతాక ఆవిష్కరణ కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. అనంతరం దేవస్థానం నందు గల సిబ్బందిలో అత్యుత్తమంగా విధులు నిర్వర్తించిన వారికి దేవస్థాన కార్యనిర్వహణాధికారి వారి చేతులమీదుగా అభినందన పత్రం అందజేశారు. ప్రశంసాపత్రం పొందిన వారిలో కే.నిరంజన్‌కుమార్, ఎ.శ్రీనివాసరెడ్డి, ఎం.స్వర్ణకుమారి, కే.కుమారి, ఎం.సునీత, తదితరులు ఉన్నారు.

## స్కూల్ టాపర్‌కు ఆర్థిక సహాయం

చర్ల ప్రభాతవార్త:

ఎస్‌కెఎస్ చారిటీ కొయ్యూరు వారి ప్రతిభా పురస్కారాలులో భాగంగా కస్తూర్బా స్కూల్ ఎంపీహెచ్‌డబ్ల్యూ మండల్ టాపర్-2 అయిన చప్పిడి రజనికి శుక్రవారం సాయంత్రం 5 గంటలకు రూ.3వేల నగదు బహుమతిని చైర్మన్ షేక్ షాజహాన్ అందించారు. ఈ కార్యక్రమంలో దొడ్డి తాతారావు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం

చర్ల ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా చర్ల మండల కాంగ్రెస్ పార్టీ ఆఫీసులో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా చర్ల మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఆవుల విజయభాస్కర్‌రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో చర్ల జడ్పిటిసి శాంత, ఎంపీపీ కోదండ రామయ్య, ఎంపీటీసీ మడకం పద్మ, తాటి జ్యోతి, యూత్ కాంగ్రెస్ డివిజన్ సెక్రటరీ సాయిచరణ్, యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ అలవాల బాలు, తాటి రామకృష్ణ, ఐఎన్టియూసీ అధ్యక్షుడు సాయిల్‌రమేష్, భాస్కరరావు, న్యాయవాది పరిటాల సంతోష్ అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు చేయూత

ఇల్లెందు రూరల్, జూన్ 2 - ప్రభాతవార్త:

ఇల్లెందు మండలంలోని మామిడిగుండాల గ్రామ పంచాయతీలోని బోటి గుంపు గ్రామానికి చెందని కమటం శ్రీను ఇటీవల కాలంలో పిడుగుపాటుకు మరణించాడు. కుటుంబానికి మాజీ మంత్రి పోరిక బలరాం నాయక్ చేతుల మీదుగా రాజీవ్‌గాంధీ పేరిట రెండు లక్షల రూపాయల చెక్కును అందించారు. ప్రతీ కార్యకర్తలకు ఇన్సూరెన్స్ పేరిట ఆకల మరణం ప్రమాదశాత్తు మరణించిన వారికి కుటుంబానికి చేయూతగా కాంగ్రెస్ పార్టీ వెన్నంటూ ఉంటుందని అన్నారు. ఇల్లెందు నియోజకవర్గంలో 46,725 మందికి ఇన్సూరెన్స్ సభ్యత్వ నమోదు కార్యక్రమం కింద రాజీవ్‌గాంధీ పేరిట కుటుంబాలకు ఇన్సూరెన్స్ వర్తింపజేసేలా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో భూక్యా ధన్‌సింగ్ నాయక్, జానీ, మాజీ జెడ్పీటీసీ వెంకటేశ్వర్లు, కోసం వెంకటేశ్వర్లు, ప్రవీణ్, పాపారావులు పాల్గొన్నారు.

## ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు

పాల్వంచ, జూన్ 2 - ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పాల్వంచలోని బీజేపీ పార్టీ పట్టణ అద్యక్షుడు మునుపురి ప్రభాకర్ జాతీయ జెండాను ఎగురవేశారు. బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పొనిశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... ఎందరో ప్రాణత్యాగ ఫలమే తెలంగాణ రాష్ట్రం అని ప్రత్యేక తెలంగాణ కోసం దేశంలో ఎక్కడ జరగని విధంగా ఆరు దశాబ్దాలు తెలంగాణ ఉద్యమం కొనసాగిందని, ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో పార్టీలకు కులాలకు వర్గాలకు అతీతంగా తెలంగాణ ప్రజలందరూ ఉద్యమించారని అన్నారు. ప్రత్యేక తెలంగాణ కోసం ప్రాణాలర్పించిన అమరవీరులను ఈ తెలంగాణ గడ్డ మరువదని అన్నారు. రాపాక రమేష్, మాలోత్: ప్రశాంత్ నాయక్, మాదారపు లక్ష్మణ్, ధర్మసోత్ సీతారాం, బుక్క వీరన్న, గార్లపాటి కిరణ్, బియ్యని విజయ్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాష్ట్రఅవతరణ వేడుకలు

## -పట్టణంలో గ్రామాల్లో త్రివర్ణపతాకం రెపరెపలు

మధిర,జూన్2ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావదినోత్సవ వేడుకలు శుక్రవారం అంబరాన్నంటాయి. పట్టణంలో ప్రభుత్వ కార్యాలయాల్లో రాజకీయ పార్టీల







కార్యాలయాలు, విద్యాసంస్థల్లో, గ్రామపంచాయతీ కార్యాలయాలలో వేడుకల సందడి కనిపించింది. మండల పరిషత్‌కార్యా లయంలో ఎంపిపి మెండెంలలిత, మున్సిపాలిటీ కార్యాలయంలో ఛైర్‌పర్సన్ మొండితోకలత జయాకర్, తహశీల్దార్‌కార్యాలయంలో కృష్ణసాగరపురాజేష్, పోలీస్‌స్టేషన్‌లలో సిఐ ఓ.మురళి, పట్టణ పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌హెచ్‌వో సోమసతీష్‌కుమార్, రూరల్‌పిఎస్‌లో ఎస్ఐ కె.శ్రీధర్ ,మధిర జూనియర్‌సివిల్‌జడ్జికోర్టులో జడ్జి కార్తీకరెడ్డి,ఎఎంసికార్యాలయంలో ప్రత్యేకశ్రేణిక ార్యదర్శి సత్యనారాయణ, వ్యవసాయశాఖ కార్యాలయం ఆవరణలో ఆత్మఛైర్మన్ గుర్రంరామారావు,ఎక్సైజ్ కార్యాలయంలో సిఐ నాగేశ్వరరావు, ప్రభుత్వసిహెచ్‌సిలో డా.అనిల్‌కుమార్, తూనికలు,కొలతలశాఖ కార్యాలయంలో ఇన్స్‌పెక్టర్ మనోహర్, మాటూరుపేట పిహెచ్‌సిలో డా.వెంకటేష్, విద్యుత్‌శాఖ కార్యాలయంలో ఎడిఇ అనురాధ, సహాయకార్మిక శాఖ కార్యాలయంలో ఎఎల్‌వో కొర్నిచందర్, భరత్ విద్యాసంస్థల్లో గౌ.డైరెక్టర్‌లు శీలంవెంకటరెడ్డివిద్యాలత,వివిధ కార్యాలయాలలో ఆయాశాఖల అధికారులు పతాకావిష్కరణ చేసారు. కాగా అమరవీరుల స్థూపం వద్ద టిఆర్ఎస్ మండల,పట్టణ కమిటీలు, టిజెఎసి, టిడిపి,బిజెపి,సిపిఐ పార్టీల నాయకులు నివాళుల ర్పించారు. ఈకార్యక్రమాల్లో ఛైర్‌పర్సన్ మొండితోకలత జయాకర్, కమీషనర్ అంబటిరమాదేవి, ఎంఇవో వై.ప్రభాకర్‌రావు, టిఆర్ఎస్ పార్టీ మండల,పట్టణఅధ్యక్షులు రావూరి శ్రీనివాసరావు, పల్లపోతు వెంకటేశ్వరరావు, అరిగెశ్రీను,మొండితోక జయాకర్, తెలుగుదేశంపార్టీకి చెందిన రాష్ట్ర ఉపాధ్యక్షుడు డా.వాసిరెడ్డిరామనాథం, పట్టణ అధ్యక్షుడు మల్లాదిహనుమంతరావు, సిపిఐకి చెందిన బెజవాడరవిబాబు,జెఎసి నాయకులు చెరుపల్లి శ్రీధర్‌లతో పాటు పలువురు వివిధరాజకీయపార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. గ్రామగ్రామాన ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కాగా దశాబ్ది ఉత్సవాలను ప్రతిగ్రామంలో, పాఠశాలలు, పంచాయితీ కార్యాలయాలు, పిహెచ్‌సి సెంటర్లలో వేడుకగా నిర్వహించారు.

**రాజకీయపార్టీల ఆధ్వర్యంలో :** మండల కాంగ్రెస్‌పార్టీ ఆద్వర్యంలో పార్టీ కార్యాలయంలో అధ్యక్షుడు సూరంశెట్టికిశోర్ జాతీయపతాకాన్ని ఆవిష్కరించారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చేందుకు ఉమ్మడిరాష్ట్రంలో అసెంబ్లీలో తీర్మాణాన్ని ప్రవేశపెట్టి ఆమోదింపచేసిన ప్రజానేత భట్టివిక్రమార్క అన్నారు. ఆతరువాత పార్టీ అధినేత్రి సోనియాగాంధి పార్లమెంట్‌లో బిల్లును ప్రవేశపెట్టి రాష్ట్ర ఏర్పాటుకు కృషిచేసారన్నారు.




## గంజాయిరవాణా కేసులో ఇరువురికి శిక్ష

### -20ఏళ్ళజైలు,లక్షచొప్పున జరిమానావిధించిన కోర్టు

మధిర,జూన్2ప్రభాతవార్త

కోణార్క్ ఎక్స్‌ప్రెస్‌లో 2017లో ఒరిస్సానుండి ముంబాయికి గంజాయిని తరలిస్తుండగా, మధిర ఎక్సైజ్‌సర్కిల్ పోలీసులు, జిఆర్‌పి పోలీసులు సంయుక్తంగా జరిపిన తనిఖీల్లో పట్టుబడిన ఇరువురు నిందితులకు జిల్లా అదనపు, సెషన్స్ కోర్టు న్యాయమూర్తి శుక్రవారం శిక్షలు విధించారు. ఆనాడు నిందితులుగా పట్టుబడిన ఒడిసా రాష్ట్రానికి చెందిన ధనుబెహరా,తూఫాన్‌బెహరాలపై ఎక్సైజ్‌పోలీసులు నమోదుచేసిన కేసుపై విచారణ నిర్వహించిన న్యాయమూర్తి కె.ఉమాదేవి నిందితులు దోషులుగా నిర్ధారణ కావడంతో వీరికి ఒక్కొరికి 20ఏళ్ల జైలుశిక్షతో పాటు లక్షరూపాయల జరిమానాను విధించారు. మాదకద్రవ్యాల నిషేదచట్టం (ఎన్‌డిపిఎస్‌యాక్ట్)ను తెలంగాణ ప్రభుత్వం సవరించిన అనంతరం కోర్టు శిక్షలు విధించిన కేసులో అత్యధిక జైలుశిక్షతో పాటు జరిమానా విధించిన కేసు జిల్లాలో ఇదేకావడం గమనార్హం. ఈకేసును మధిరఎక్సైజ్ సిఐ కె.నాగేశ్వరరావు నమోదుచేసి దర్యాప్తు నిర్వహించారు, పబ్లిక్‌ప్రాసిక్యూటర్ కొత్తవెంకటేశ్వరరావు ప్రాసిక్యూషన్ నిర్వహించగా,ఎస్ఐ చంద్రశేఖర్,కోర్ట్ పిసి పి.గోపి సహకరించారు.



## దేశానికే తెలంగాణ ఆదర్శం: మాజీ మంత్రి తుమ్మల



దమ్మపేట, జూన్ 2 ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్రం పథకాల అమలులో దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని అనంతారం గ్రామంలో జరిగిన దశాబ్ది ఉత్సవాల్లో తుమ్మల నాగేశ్వరావు పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పట్వారిగూడెం గ్రామంలో తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తుమ్మల మాట్లాడుతూ తెలంగాణ రాక ముందు తెలంగాణ వచ్చాక మార్పు స్పష్టంగా మనకి కనిపస్తుందని అన్నారు. వ్యవసాయం దండగ అన్న కాడనుండి వ్యవసాయం పండగల సిఎం కెసిఆర్ చేశారని అన్నారు. కొన్ని పార్టీల నాయకులు, కొంతమంది వచ్చి ఓట్లు వేయమని అడుగుతారని ఎవరికి వేయాలో ఎందుకు వేయాలో అందరూ ఆలోచించాలని అన్ని రంగాల్లో మన రాష్ట్రం ముందుంది అంటే కెసిఆర్ వలనే అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సోయం ప్రసాద్, జెడ్పీటిసి పైడి వెంకటేశ్వరావు, దొడ్డాకుల రాజేశ్వరావు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మునలిమడుగులో ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

వైరా,జూన్02,ప్రభాతవార్త:

వైరా నియోజకవర్గ పరిధిలోని మునలిమడుగు గ్రామంలో రాష్ట్ర అవతరణ వేడుకలను పురస్కరించుకొని పంచాయతీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబినద వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మునలిమడుగు ఉప సర్పంచ్ వినన్నపల్లి వెంకటేశ్వర్లు జాతీయ పతాకావిష్కరణ



చేశారు. అనంతరం నాయకులు, ఉద్యమకారులు తెలంగాణ అమరవీరులకు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్స్ నర్వనేని గోపాలరావు, కృష్ణ, మాజీ సర్పంచ్ మొహిద్దీన్, స్కూల్ హెచ్ఎం, పంచాయతీ మల్టీ పర్పస్ వర్కర్స్ కొరివి శ్రీను, వినన్నపల్లి శ్రీనివాసరావు, కొమ్ము నాగేశ్వరరావు, సంపూర్ణ, ప్రవీణ్, ప్రమీల, రాధ తదితరులు పాల్గొన్నారు.

## ఆ మూడు అంతస్తుల సంగతులు ఏమిటి?

వైరా,జూన్02,ప్రభాతవార్త:

వైరా మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డులో శ్రీనివాస్ థియేటర్ వద్ద ఉన్న నూతన భవన నిర్మాణంలో నిర్మించిన అంతస్తుల్లో ఆరు అంతస్తులలో మూడంతస్తుల భవనం అనుమతులు సంగతేంటి. ఆ మూడంతస్తులకు అనుమతులు ఎందుకు తీసుకోలేదని అధికారులు అనుమతి లేకపోయినా ఆ భవనంపై ఎందుకు చర్యలు తీసుకోలేదు. ప్రజల మధ్యలో పెద్ద



భవన నిర్మాణం చేపడితే అది అధికారులకు కనిపించడం లేదా. అనుమతి లేకుండా భవన నిర్మాణం నిర్మిస్తే నిర్మాణం పూర్తయ్యేంత వరకు అధికారులు ఎందుకు అటువైపు తిరిగి చూడడం లేదు. అసలు ఆ భవన నిర్మాణం వెనుక అధికారుల నిర్లక్ష్యం ఏమిటి. ఇప్పటికే భవన నిర్మాణంలో మూడంతస్తులకు అనుమతులు లేవనే వాదన ప్రజల్లో చర్చనీయంగా మారింది. ఆ మూడు అంతస్తుల భవనంపై అనుమతులు లేకఉండా కట్టడం వెనుక ఓ పెద్ద మిస్టరీ ఉందని ప్రజలు చర్చించుకుంటున్నారు. అసలు భవనం వెనుక అనుమతులు లేకుండా నిర్మాణం చేపట్టడంలో అధికారులపై ఒత్తిడి తెచ్చిన నాయకులు ఎవరు ఎందుకు అనుమతులు లేకపోయినా ఎందుకు చర్యలు తీసుకోవడంలో వెనుకడుగు వేశారు. ఇప్పటికైనా అధికారులు అనుమతులు లేని ఆ మూడు అంతస్తుల సంగతి ఏమిటో అధికారులు తెలపాలి.

## కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆవిర్భావ వేడుకలు

అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త:

కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మండలంలో పలుచోట్ల వేరువేరుగా శుక్రవారం జరిగాయి. స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మొగళ్ళపు చెన్నకేశవరావు ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో టిపిసిసి సభ్యురాలు వగ్గెల పూజ పాల్గొన్నారు. ఈ క్రమంలో సోనియాగాంధీ చిత్రానికి పాలాభిషేకం చేసి తెలంగాణ ఇచ్చిన సోనియాకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసిలు సత్యవరపు తిరుమల, వేముల భారతి, కోఆప్షన్ సభ్యులు ఎస్‌కె పాషా, బూసి పాండురంగ, రాజేష్, దేవరాజ్ తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా స్థానిక పాత మండల పరిషత్ కార్యాలయం వద్ద టిపిసిసి మెంబర్ సున్నం నాగమణి, తుమ్మ రాంబాబుల ఆధ్వర్యంలో తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీ చిత్రానికి పాలాభిషేకం చేశారు. తెలంగాణ సమాజం సోనియాకు రుణపడి ఉంటుందని అన్నారు. అనంతరం ఉద్యమ కారులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కొప్పుల శ్రీను, ఉప్పల రాజశేఖర్, మణికంఠ తదితరులు పాల్గొన్నారు. అంతే కాకుండా మండలంలోని అనంతారం, గాండ్లగూడెం గ్రామాల్లో పార్టీ సీనియర్ నాయకులు జేష్ట సత్యనారాయణ చౌదరి ఆధ్వర్యంలో అవతరణ దినోత్సవ వేడుకలను జరిపారు. రాజీవ్ గాంధీ విగ్రహానికి



పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. సోనియాగాంధీ వలనే రాష్ట్రం ఆవిర్భావం చెందిందని అన్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని గెలిపించి సోనియాగాంధీ రుణం తీర్చుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో సుంకవల్లి వీరభద్రం, అంకత మల్లికార్జునరావు, భూక్యా ప్రసాద , దాసరి నాగేంద్రరావు, శ్రీను, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చండి

### ప్రజాపంథా ఆధ్వర్యంలో ర్యాలీ

దమ్మపేట, జూన్ 2 ప్రభాతవార్త:

తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చాలని కోరుతూ సిపిఐఎంఎల్ ప్రజాపంథా ఆధ్వర్యంలో శుక్రవారం భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి కెచ్చెల రంగారెడ్డి మాట్లాడుతూ ఆదివాసీలు ఇతర పేదలు సాగు చేసుకుంటున్న పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని, రాష్ట్రంలో గల ఉద్యోగ ఖాళీలను భర్తీ చేయాలని, ప్రజల ఆకాంక్షలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. కోటి ఆశలతో సకల జనులు తెలంగాణ కోసం ఉద్యమించారని, తెలంగాణ వచ్చాక బ్రతుకులు మారతాయని ఆశపడ్డారని అవన్నీ అడియాశలే అయ్యాయని అన్నారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయంలో సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో అమర్లపూడి రాము, తోడెం దుర్గమ్మ, సంధ్య, బండి ఆదినారాయణ, ముత్యాలరావు, వెంకటేష్, శ్రీను, మంగయ్య, యశోద తదితరులు పాల్గొన్నారు.




## సంబరాలు సరే...మా భూముల ఆకాంక్షల మాటేమిటి...

**-సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా జిల్లా కార్యవర్గ సభ్యులు నూపా భాస్కర్**

*ములకలపల్లి, జూన్ 2 ప్రభాతవార్త :*



ములకలపల్లి మండలంలో సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా మండల కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ ప్రజల దీక్ష దివాస్ సభ నిర్వహించి బైక్ ర్యాలీ చేసి తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా జిల్లా కార్యవర్గ సభ్యులు నూపా భాస్కర్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న దశాబ్ధి సంబరాలు సరే...మా భూముల పట్టాల మాటేమిటి?..మా నిరుద్యోగ భృతి, డబుల్ ఇళ్లు, నీళ్లు, నియామకాలు, స్వేచ్ఛ, ప్రజాస్వామ్యం, ఆత్మగౌరవం ఏ మేరకు సాధించుకున్నామని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రం కోటి ఆశాలతో వేలాది మంది బలిదానాలతో లాఠీదెబ్బలు, జైలు ఖైదు అనుభవించి రాష్ట్రం సాధించుకుంటే త్యాగాలు ఒకరివి..బోగాలు మరొకరివి అన్నట్లుగా మారిందన్నారు. ప్రజల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని, వారు కోరిన విధంగా అన్నీ అమలుచేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు కల్లూరి కిషోర్, పోతుగంటి లక్ష్మణ్, మండల కార్యదర్శి కొర్సా రామకృష్ణ, తిమ్మంపేట ఎంపీటీసీ నూప సరోజిని, రాచన్నగూడెం సర్పంచ్ కొర్స గణపతి, ఎస్‌డీఎల్‌సీ నాయకులు బండారి నాగేంద్రబాబు, నకిరికంటి నాగేశ్వరరావు, రామారావు, చలమన్న, పుష్పాల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## టార్గెట్ బాల్ అంతర్జాతీయ పోటీలకు విద్యార్ధి ఎంపిక

*ములకలపల్లి, జూన్ 2 ప్రభాతవార్త :*



ములకలపల్లి మండలంలోని తిమ్మంపేట పంచాయతీ రాజీవ్‌నగర్‌కు చెందిన విద్యార్ధి కోండ్రు హేత్విక్ వర్ధన్ అంతర్జాతీయ స్థాయిలో జూన్ 24న జరిగే టార్గెట్ బ్ పోటీలకు ఎంపికయ్యాడు. దమ్మపేటలోని టీటీడబ్ల్యుఆర్‌ఈఐఎస్‌లో 10వ తరగతి వరకు, ఖమ్మం టీటీడబ్ల్యుఆర్‌ఎస్‌వోఈలో ఇంటర్ పూర్తిచేశాడు. మే 15, 16 తేదీల్లో హైదరాబాద్ అల్వాల్‌లో జరిగిన పోటీల్లో ఉమ్మడి జిల్లా నుంచి తెలంగాణ జట్టుకు ఈ విద్యార్ధి ఎంపికయ్యాడు. 26, 27, 28 ఉత్తరప్రదేశ్ మధురలో జరిగిన జాతీయస్థాయి పోటీల్లో విజయం సాధించి జూన్ 24న బంగ్లాదేశ్ డాకాలో జరిగే అంతర్జాతీయ టార్గెట్ బాల్ పోటీలకు ఈ విద్యార్ధి ఎంపికయ్యాడు. హేత్విక్ అంతర్జాతీయ క్రీడలకు ఎంపిక కావడం పట్ల కళాశాల యాజమాన్యంతో మండలంలో పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు అభినందనలు తెలిపారు.

## చేపలవేటకు వెళ్లి వ్యక్తి మృతి

*ములకలపల్లి, జూన్ 2 ప్రభాతవార్త :*

చేపలవేటకు వెళ్లి ఓ వ్యక్తి మృతిచెందిన సంఘటన మండల పరిధిలోని కొత్త గంగారంలో శుక్రవారం చోటుచేసుకుంది. దీనికి సంబంధించి స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కొత్తగంగారం గ్రామానికి చెందిన ఇనికే సుధాకర్(34) గురువారం సాయంత్రం చేపలవేట నిమిత్తం చింతలచెరువుకు వెళ్లాడు. అయితే చెరువులో చేపలు పడుతున్న సమయంలో లోతు తెలియక మునిగి గల్లంతయ్యాడు. అయితే బంధువులు, కుటుంబసభ్యులు రాత్రంతా గాలింపు చర్యలు చేపట్టినప్పటికీ ఆచూకీ లభించలేదు. శుక్రవారం ఉదయం సుధాకర్ మృతదేహం చెరువులో తేలియాడటంతో ఒడ్డుకు చేర్చారు. మృతునికి భార్య దుర్గ, కుమారుడు, కుమార్తె ఉన్నారు.

## ఆర్‌పీఐ పార్టీకి మద్దిశెట్టికి ఎలాంటి సంబంధం లేదు

*చుంచుపల్లి, జూన్ 2 - ప్రభాతవార్త:*



రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (ఆధవాలే)కు మద్దిశెట్టి సామేల్‌కు పార్టీకి సంబంధం లేదని రాష్ట్ర అధ్యక్షుడు పసుల రవి స్పష్టం చేశారు. చుంచుపల్లి మండలంలో రాష్ట్ర కార్యదర్శి ఉప్పరి రామచంద్ర ఆధ్వర్యంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు రవి, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు స్నేహలత, నకిరికంటి సంజీవరావు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. సామేల్‌కు పార్టీతో సంబంధం లేదని పత్రికా సేమావేశంలో వెల్లడించారు. పార్టీ పేరుతో అసాంఘిక కార్యకలాపాలు కొనసాగిన భూములు ఇప్పిసానతనని ప్రజల కాడ నుంచి డబ్బులు వసూలు చేసిన సహించబోమని కఠిన చర్యలు తీసుకఉంటామని అన్నారు. ఇకనుంచి ఎవరు సదరు వ్యక్తిని ఆదరించవద్దని, తమ పార్టీ నుంచి అతన్ని తొలగిస్తున్నామని చెప్పారు. అనంతరం జిల్లా అధ్యక్షుడిగా కొత్తపల్లి శ్రీనివాసరావను ఏకగ్రీవంగా ఎనునకున్నారు. ఈ కార్యక్రమంలో లావుడ్యా రవి నాయక్, షేక్ ఆసియా బేగం తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా ఆవిర్భావ వేడుకలు

*జూలూరుపాడు, జూన్ 2 - ప్రభాతవార్త:*



మండలంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రభుత్వ కార్యాలయాల్లో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, రైతు వేదికల్లో వేడుకలు జరిగాయి. సర్కిల్ కార్యాలయం వదనద సీఐ వసంతకుమార్, తహసీల్దార్ కార్యాలయంలో ఎంఆర్‌వో శారద, సహకార సంఘం కార్యాలయంలో చైర్మన్ లేళ్ల వెంకటరెడ్డి, మండల పరిషత్ కార్యాలయం వదనద ఎంపీపీ లావుడ్యా సోనీ, ఎమ్మెల్యే రాములు నాయక్ క్యాంపు కార్యాలయం వద్ద మండల పార్టీ అధ్యక్షుడు సతీష్ కుమార్, మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్‌లాల్ క్యాంపు కార్యాలయం వద్ద చావా వెంకటరామారావు, పంచాయతీ కార్యాలయాల్లో సర్పంచ్‌లు జెండాను ఎగురవేశారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అవతరణ వేడుకలు

*జూలూరుపాడు, జూన్ 2 - ప్రభాతవార్త:*

కాంగ్రెస్ పార్టీ వైరా నియోజకవర్గ టీపీసీసీ మెంబర్ ధరావత్ రాంమూర్తి నాయక్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రధాత సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. జూలూరుపాడు మండల కేంద్రంలో శుక్రవారం వేడుకలు జరిగాయి. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెచ్చి సోనియా గాంధీకి బహుమతిగా ఇవ్వాలన్నారు. విశ్వం ఉన్నంత వరకు తెలంగాణ ప్రజల గుండెల్లో సోనియమ్మ రూపం నిలిచి ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ముస్తఫా, కృష్ణయ్య, నవీన్ రాథోడ్, బాబు నాయక్, కొమ్మినేని రాంబాబు, కొలిపాక వెంకటేశ్వర్లు, వాంకుడోత్ కిషన్ నాయక్, శ్రీను, ప్రియాంక నాయక్, నరసింహారావు, మంగు నాయక్, ముస్తఫా తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు

**- పాల్గొన్న డైరెక్టర్ (పా) బలరాం**

*కొత్తగూడెం, జూన్ 2 - ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు సింగరేని హెడ్డాఫీస్‌లో ఘనంగా జరిగాయి. డైరెక్టర్ (ఓపీ) ఎన్‌వీకే శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం హెడ్డాఫీస్‌లో విశ్వేశ్వరయ్య పార్కులో తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తర్వాత బస్టాండ్ సెంటర్‌లో అమరవీరుల స్థూపానికి పూలమాలలు వేసి సమర్పించి నివాళులర్పించారు. ప్రకాశం స్టేడియంలో జరిగిన వేడుకల్లో డైరెక్టర్ (పా) బలరాం ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఎస్‌అండ్‌పీసీ ప్లాటూన్ కవాతు వందనం చేశారు. మార్చ్‌ఫాస్ట్‌ను ప్రారంభించారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. జీఎం పర్సనల్ బసవయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో డైరెక్టర్ పీపీ వెంకటేశ్వర్‌రెడ్డి, జీఎం కుమార్‌రెడ్డి, జీఎం కొండయ్య, టీబీజీకేఎస్ జనరల్ సెక్రటరీ రాజిరెడ్డి, ఏఐటీయూసీ నుంచి శేషయ్య, త్యాగరాజు, మందా నర్సింహారావు, గోడ రమేష్, పవన్‌కుమార్, విజయభాస్కర్‌రెడినడ, సుధాకర్, సుబ్బారావు, దామోదర్, హన్మంతరావు, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆవిర్భావ వేడుకలు

*కొత్తగూడెం టౌన్, జూన్ 2 - ప్రభాతవార్త:*




బీఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రామవరంలో ఆవిర్భావ వేడుకలు జరిగాయి. మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి, టీబీజీకేఎస్ 11మెన్ కమిటీ మెంబర్ కాపు కృష్ణలు జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో బాలాజీ నాయక్, సురేందర్, మజీద్, సూరిబాబు, ఆవునూరి చందర్, దొమ్మేటి నాగేశ్వరరావు, రెహమాన్, కొయనయడ శ్రీనివాస్, నాగేశ్వరరావులు పాల్గొన్నారు.

## రైతు సదస్సును ఘనంగా నిర్వహించాలి

**- డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు**

*పాల్వంచ, జూన్ 2 - ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల్లో ఈ నెల 3వ తేదీన నిర్వహించే రైతు సదస్సులల్లో భాగంగా జరిగే జగన్నాథపురం రైతు వేదికను శుక్రవారం డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు సందర్శించారు. రెవెన్యూ, వ్యవసాయ శాఖ, మండల పరిషత్ అధికారులతో కలిసి సన్నాహక ఏర్పాట్లను పరిశీలించారు. శనివారం పాల్వంచ మండలం పరిధిలోని జగన్నాథపురం, పాండురంగాపురం, పుల్లాయిగూడెం, ఉల్వనూరు బంజర రైతు వేదికల వద్ద సదస్సులు నిర్వహిస్తారన్నారు. రైతు వేదికల వద్ద ఎండ తీవ్రత దృష్టిలో ఉంచుకొని మంచినీటి సౌకర్యం, భోజన వసతులు కల్పించను న్నారన్నారు. ఇప్పటికే వేదికలను మామిడి తోరణాలతో, రంగురంగుల బల్బులతో విద్యుద్దీకరించారన్నారు. ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు పాల్గొంటారన్నారు. తహసీల్దార్ రంగా ప్రసాద్, ఎంపీడీవో అప్పారావు, ఎంపీవో నారాయణ, ఏవో శంభోశంకర్, సహకార సీనియర్ ఇన్‌స్పెక్టర్ ఆదినారాయణ, సొసైటీ డైరెక్టర్లు చౌగాని పాపారావు, కిషన్, ఏఏవో సత్యం, సీఈవో లక్ష్మీనారాయణ, శోభారాణిలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ఘనంగా దశాబ్ది వేడుకలు

**- వెయ్యి బైక్‌లతో భారీ ర్యాలీ**

*కొత్తగూడెం, జూన్ 2 - ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో భారీ మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. వేలాది మంది బీఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు ర్యాలీలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే వనమా ఆధ్వర్యంలో వెయ్యి బైక్‌లతో రానయలీ నిర్వహించారు. జై కేసీఆర్... జై కేటీఆర్... జైజై వనమా అంటూ దిక్కులు పిక్కటిల్లేలా నినాదాలు చేస్తూ పట్టణం అంతా హోరెత్తించారు. బస్టాండ్ సెంటర్ వద్ద అమవీరుల స్థూపానికి ఎమ్మెల్యే పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వనమా రాఘవేందర్‌రావు, బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, మహిళా నాయకులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్యాలయంలో అవతరణ వేడుకలు

*కొత్తగూడెం మున్సిపాలిటీ, జూన్ 2 - ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్, ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు, కలెక్టర్ అనుదీప్‌ల ఆదేశాల మేరకు మున్సిపల్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం సూర్యాప్యాలెస్ దగ్గర మున్సిపల్ పారిశుధ్య సిబ్బంది, మస్టర్ పాయింట్ వదనద మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి జాతీయ జెండా ఎగురవేశారు. శుభాకాంక్షలు తెలిపారు. స్వీట్లు పంచారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్లు అశోక్ చౌహాన్, వీరభద్రాచారీ, జవాన్లు నవీన్, సలీం, లక్ష్మణ్, రవి, శ్రీహరి, పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.

## దొరల పాలనలో దగా పడ్డ తెలంగాణ

**- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామేష్**

*కొత్తగూడెం టౌన్, జూన్ 2 - ప్రభాతవార్త:*

దొర పాలనలో తెలంగాణ రాష్ట్రం దగా పడిందని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఎగురవేశారు. తొమ్మిదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రం అప్పులపాలైందని, నీళ్లు, నిధులు, నియామకాలు అనే ప్రధాన డిమాండ్లపై సాగిన ఎరాటం తెలంగాణ ఆవిష్కృతమయ్యాక తెరమరుగైందన్నారు. ఉద్యమ సమయంలో కేసీఆర్ పిలుపు అందుకొని ఉద్యమాలు, ఆందోళనలు, రాస్తారోకోలు నిర్వహించిన ఉద్యమకారులు ఇప్పుడు సీఎం కేసీఆర్‌కి నచ్చని వారయ్యారన్నారు. ఈ కార్యక్రమంలో గందం మల్లికార్జున్‌రావు, మాలోత్ వీరు నాయక్, శారద, సరోజ, లక్ష్మి, హారిక తదితరులు పాల్గొన్నారు.



## ఎడవల్లి ఆధ్వర్యంలో రాష్ట్ర అవతరణ వేడుకలు

**- సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం**

*కొత్తగూడెం మున్సిపాలిటీ, జూన్ 2 - ప్రభాతవార్త:*



ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జరిగాయి. టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చింది సోనియా గాంధీ చిత్రపటానికి పలాభిషేకం చేశారు. బస్టాండ్ సెంటర్‌లోని అమరవీరుల స్థూపానికి పూలమాల వేసి నివాళులర్పించారు. జిల్లా పార్టీ



కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ కమిటీ ఆమోదించడం వల్లనే వివిధ దశల తర్వాత తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు జరిగిందని అన్నారు. అన్ని మర్చిపోయి తామే సాధించామని చెప్పడం సరికాదన్నారు. సోనియమ్మను మర్చిపోయి ఆవిర్భావ వేడుకలు జరుపుకోవడం సిగ్గుమాలిన చర్య అని అన్నారు. ఇచ్చిన హామీలను సీఎం కేసీఆర్ వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాయల శాంతయ్య, బొమ్మిడి మల్లికార్జున్, నూకల రంగారావు, ఆంతోటి పాల్, పల్లపు వెంకటేశ్వర్లు, జలీల్, త్యాగరాజు, ఆల్బర్ట్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు నిరసన సెగ

*కొత్తగూడెం టౌన్, జూన్ 2 - ప్రభాతవార్త:*

ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావుకు నిరసన సెగ తగులుతోంది.



రామవరం తొమ్మిదో వార్డులో మిషన్ భగీరథ ట్యాంకు గద కొన్ని సంవత్సరాలు ఓపెన్ చేయకపోవడంపై రామవరంలోని స్థానిక ప్రజలు మంచినీటి బిందెలతో వనమా డౌన్ డౌన్ అంటూ నినదించారు. బీజేవైఎం స్టేట్ ఇంటిలెక్చువల్ అండ్ ప్రొఫెషనల్ కే. వంశీ మాట్లాడుతూ... గత కొన్ని సంవత్సరాలుగా ఈ ఒక్క మంచినీటి ట్యాంకర్ ఓపెన్ చేయలేదని, దీనికి కారణం అధికార యంత్రాంగం, స్థానిక ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు కావాలనే కమిషన్ల కోసం ఈ ట్యాంకర్‌ని ఇప్పటిదాకా ఓపెన్ చేయలేదని అన్నారు. గత ఆరు సంవత్సరాల నుంచి నిరుపయోగంగా చేశారని వంశీ మండిపడ్డారు.




## మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఆవిర్భావ వేడుకలు

*చుంచుపల్లి, జూన్ 2 - ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ బదావత్ శాంతి పాల్గొని జాతీయ జెండా ఎగురవేశారు. ఎంపీడీవో మందా మంగమ్మ, జెడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు, ఎంపీవో గుంటి సత్యనారాయణ, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు వి.మల్లికార్జున్‌రావు, ఎంపీటీసీ కూసన వీరభద్రం, మండల కో ఆప్షన్ మెంబర్ కైరుల్లా, ఖయ్యూం, ఈజీఎస్ ఏపీవో రఘుపతి, డీఈ శివయ్య తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర అవతరణ వేడుకలు

*చుంచుపల్లి, జూన్ 2 - ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు పసుపులేటి వీరబాబు, మాలోత్ కోటేష్ నాయక్ మాట్లాడుతూ... రాష్ట్రం ఇచ్చింది సోనియా గాంధీ అని, పదవులు అనుభవిస్తుందని, మాత్రం కేసీఆర్ కుటుంబం అని ఈ రాచరిక పాలనకు మరో ఐదు నెలల్లో భూస్థాపితం చేసానతమని అన్నారు. కర్ణాటక తరహాలో తెలంగాణలో కూడా కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవేసి మల్ల జూన్ రెండో తారీకున జరిగే తెలంగాణ ఆవిర్భావ వేడుకలను దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆవిర్భావ వేడుకలు

*చుంచుపల్లి, జూన్ 2 - ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మండలంలోని వెంకటేశ్వరకాలనీలో ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ రతన్‌నాయక్ జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు, ఎంపీటీసీ ముక్తి సరస్వతి, కో ఆప్షన్ మెంబర్ ఆరీఫ్‌ఖాన్, గ్రామ సెక్రటరీ వసంత, బిల్ కలెక్టర్ సంపత్‌లు పాల్గొన్నారు.



## అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ప్రభుత్వ విప్ రేగా

*మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 2:*



ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు శుక్రవారం మణుగూరు మండలం ముత్యాలమ్మనగర్ గ్రామపంచాయతీలో పర్యటించి పలు రోడు అభివృద్ధి పనులకు శంకుస్థాపన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు, పీఏసీఎస్ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, సర్పంచ్ కుమురం జంపేశ్వరీ, కో ఆప్షన్ సభ్యులు జావీద్ పాషా, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అత్యంత ఘనంగా ఆవిర్భావ దినోత్సవం

*మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 2:*



మణుగూరు మండలంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు శుక్రవారం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఆయా ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు, పలు పార్టీ, యూనియన్ల , అసోసియేషన్ల కార్యాలయాల్లో ఆయా పార్టీల అసోషియేషన్ల నాయకులు జాతీయ జెండాను ఎగురవేశారు. మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వ విప్ రేగా మండల పరిషత్, డీఎస్పీ, తహసీల్దార్ కార్యాలయాలతోపాటు, కోర్టు ఆవరణంలో ఎంపీడీవో చంద్రమౌళి, డీఎస్పీ ఎస్వీ రాఘవేంద్రరావు, తహసీల్దార్ కె.నాగరాజు, మెజిస్ట్రేట్ వెంకటేశ్వర్లులు జెండాలు ఎగురవేశారు. మణుగూరు ఏరియా జీఎం కార్యాలయంలో జీఎం దుర్గం రామచందర్, బీటీపీఎస్‌లో సీఈ బిచ్చన్న, సొసైటీ కార్యాలయంలో పీఏసీఎస్ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావులు జెండా ఎగురవేశారు. మాజీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు తన నివాసంలో జెండాను ఎగురవేశారు. అదేవిధంగా సీపీఐ పార్టీ కార్యాలయంలో బొల్లోజు అయోధ్యచారి, టీబీజీకేఎస్ కార్యాలయంలో వి.ప్రభాకర్‌రావు, బీఎంఎస్ కార్యాలయంలో బీరమనేని రవీందర్‌రావులు జాతీయ జెండా ఎగురవేసి రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయా పార్టీల నాయకులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, అసోసియేషన్లు, యూనియన్ల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కోర్టులో రాష్ట్ర అవతరణ వేడుకలు

*కొత్తగూడెం లీగల్, జూన్ 2 - ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకలు ఘనంగా జరిగాయి. జిల్లా న్యాయస్థానం భవన సముదాయంలో జిల్లా జడ్జి పాటిల్ వసంత్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. తర్వాత జరిగిన సమావేశంలో న్యాయ మూర్తులు, న్యాయ వాదులు అమరవీరులకు ఆత్మశాంతి కోసం రెండు నిమిషాలు మౌనం పాటించారు. అందరికీ తెలంగాణ రాష్ట్ర అవతరణ శుభాకాంక్షలు తెలిపారు. న్యాయమూర్తులు ఎం.శ్యాంశ్రీ, భానుమతి, ఆడెపు నీరజ, సుచరిత, బార్ అధ్యక్షుడు రమేష్‌కుమార్ మక్కడ్, బార్ కార్యవర్గం రావిలాల రామారావు, పిట్టల రామారావు, యాసా యుగంధర్, కాసాని రమేష్, సాహు, వేపాక వెంకటరత్నం, పలివెల సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి కృషితో ఖమ్మం జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు

**టియు డబ్ల్యూజే టిజెఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ**

**ప్రెస్ క్లబ్‌లో ఘనంగా దశాబ్ది ఉత్సవ వేడుకలు**

*ఖమ్మం,జూన్ 2, ప్రభాతవార్త:*

తెలంగణ నాటి నుంచి నేటి వరకు ప్రెస్ అకాడమి చైర్మన్ అల్లం నారాయణ సారధ్యంలో సాగిన ఉద్యమాల ఫలితంగా జర్నలిస్టులకు అనేక సంక్షేమ పధకాలు అమలు జరుగుతున్నాయని, నాడు వంట వార్పు నుంచి నేడు ఇండ్ల స్థలాల సాధన వరకు అనేక ఉద్యమాలు, ఆందోళనలు, ధర్నాలు, నిరసనలు, దీక్షలు చేపట్టిన ఘనత తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు టిజేఎఫ్ దేనని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు ఆకుతోటఆదినారాయణ అన్నారు. తమ సంఘం అనేక విజ్ఞప్తుల మేరకు రాష్ట్ర రవాణాశాఖ మాత్యులు పువ్వాడ అజయ్ కుమార్ స్పందించి ఖమ్మం జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇప్పిస్తామని ఆనాడు ఇచ్చిన హామీని నెరవేర్చేందుకు కృషి చేయడం




సీనియర్ సబ్ ఎడిటర్ జి. నారాయణరావును సన్మానిస్తున్న ప్రెస్ క్లబ్ సభ్యులు

అభినందనీయమని అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవ వేడుకలు ఖమ్మం ప్రెస్ క్లబ్‌లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్‌బాబు జెండా ఆవిష్కరించారు. ఈ వేడుకలకు టియుడబ్ల్యూజే టిజేఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడతూ జర్నలిస్టుల పక్షాన కొట్లాడి పోరాడేది తమ యూనియన్ అని అన్నారు. ఒక నిబద్ధతతో కూడిన భావాజాలంతో ముందుకు వెళ్తున్నామని , తాము చేసిన పోరాట ఫలితంగా త్వరలో ఖమ్మం జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు రాబోతున్నాయన్నారు. కొందరు చేసే తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని, మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ జర్నలిస్టులకు ఇచ్చిన హామీని అమలు చేస్తారనే నమ్మకం జర్నలిస్టులో ఉందని, ఆయన కృషి ఎప్పటికీ మరవలేమని అన్నారు. ఈ వేడుకల సందర్భంగా పదవతరగతిలో పదికి పది జీపీఏ మార్కులు సాధించిన టీవీ 9 జర్నలిస్టు శ్రీధర్ శర్మ కుమార్తె లక్ష్మీ అశ్రితను, సీనియర్ సబ్ ఎడిటర్ గోగుల నారాయణ, సీనియర్ జర్నలిస్టు వంగూరి ఈశ్వరి, సీనియర్ ఫోటోగ్రాఫర్ స్టార్ శ్రీను, ప్రముఖ రచయిత కె. చిన్న నర్సయ్యలను పూల మాలలు వేసి శాలువాలతో సత్కరించి మెమోంటోలు అందజేసి ఘనంగా సన్మానించడం జరిగింది. టీజెఎఫ్ జిల్లా కార్యదర్శి చిర్రా రవి, ప్రెస్ క్లబ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గుద్దేటి రమేష్‌బాబు, కొర కొప్పుల రాంబాబు, కోశాధికారి బిక్కి గోపి, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ప్రధాన కార్యదర్శి శెట్టి రంజనీకాంత్, సహాయ కార్యదర్శి ఎస్‌కే. జానిపాషా, జిల్లా నాయకులు ఉపేందర్, నగర ప్రధాన కార్యదర్శి అమరపు కోటేశ్వరరావు, నగర ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు యలమందల జగదీష్, జిల్లా ఉపాధ్యక్షులు సంతోష్ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

# వైద్యాలయానికి భూమిపూజ చేసిన డైరెక్టర్

*కొత్తగూడెం టౌన్, జూన్ 2 - ప్రభాతవార్త:*

కులమతలాలకు, రాజకీయాలకు, లింగబేదాలకు అతీతంగా మాస్టర్ ఈకే మిషన్ భారతీయ వైద్యానికి ప్రాణం పోస్తుందని సింగరేణి డైరెక్టర్ (పా) బలరాం అన్నారు. రైటర్‌బస్తీలోని డీవోబీ ఫైవ్‌లో శుక్రవారం ఆయన మాస్టర్ ఈకే ఆధ్యాత్మిక హోమియో సేవా సంస్థకు కేటాయించిన భూమిలో స్థలంలో భూమిపూజ చేశారు. ఆయన మొక్కలను నాటి కొబ్బరికాయలు కొట్టి పనులను ప్రారంభించారు. భారతీయ వైద్య విధానమైన ఆయుష్‌శాఖలో భాగంగా హోమియో సేవలను అందిస్తూ భారతీయ వైద్య విధానానికి ప్రాణం



పోస్తున్నారని అన్నారు. మాస్టర్ ఈకే మిషన్ సేవలు అనిర్వచనీయమని అన్నారు. ఏఎస్వో గోపాలరావు, రాజేంద్రప్రసాద్, ఆవుల శ్రీకాంత్, డాక్టర్ బత్తుల కృష్ణయ్య, మున్సిపల్ గ్రీన్ అంబాసిడర్ మొక్కల వెంకటయ్య, మొక్కల రాజశేఖర్, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రి రామయ్య సాక్షిగా తెలంగాణలో రానున్నది బీజేపీ ప్రభుత్వం

**-జమ్మూ కాశ్మీర్ మాజీ ఉపముఖ్యమంత్రి డాక్టర్ నిర్మల్‌సింగ్ కుమార్**

*భద్రాచలం ప్రభాతవార్త:*

భద్రాచలం పట్టణంలోని హరిత హటల్‌లో భద్రాచల నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ సీనియర్, ముఖ్య నాయకుల ఆత్మీయ సమావేశం జిల్లా అధ్యక్షులు కోనేరు సత్యనారాయణ అధ్యక్షతన శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా జమ్మూ కాశ్మీర్ మాజీ ఉపముఖ్యమంత్రి డాక్టర్ నిర్మల్ సింగ్ కుమార్ హాజరయ్యారు. ఈ సమావేశానికి ముందు ఆయన సీతారామచంద్ర స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా హరిత హోటల్ ప్రాంగణంలో జాతీయ జెండాను ఎగురవేసారు. అనంతరం నియోజకవర్గ ముఖ్య నాయకుల సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ.. రానున్న రోజుల్లో రాష్ట్రంలో భారతీయా జనతా పార్టీ అధికారంలోకి



రాబోతుందని, దానికోసం కార్యకర్తలందరూ సీనియర్ నాయకుల సలహాలతో, సమన్వయంతో కలిసి పని చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీని పటిష్టం చేయాలాన్నరు. అలాగే లిక్కర్ స్కామ్, భూ మాఫీయాకు పాల్పడుతున్న అధికారి పార్టీ అవినీతిని ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్క కార్యకర్త మీద ఉందని, అధికార పార్టీని ఎదిరిస్తూ అక్రమ కేసులకు భయపడకుండా ప్రజా సమస్యలపై పోరాటం చేయాలని, 370డి ఆర్డికల్‌తో జమ్మూకాశ్మీర్‌లో సంక్లిష్ట పరిస్థితుల నుండి సాధారణ స్థితికి తీసుకొచ్చామని, అలాంటిది తెలంగాణలో అధికారం చేపట్టడం అంత కష్టం ఏమి కాదని, తెలంగాణ ప్రభుత్వం ప్రజలతోపాటు భద్రాద్రి రామయ్యను కూడా మోసం చేసిందని, కేసీఆర్ ప్రకటన చేసిన వంద కోట్లు ఎక్కడకు పోయాయ్యని, కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ప్రసాద్ స్కీం డబ్బులు సైతం ఖర్చు చేయలేదన్నారు. ఖచ్చితంగా రానున్న ఎన్నికల్లో అధికార అవినీతి పాలనకు ప్రజలు చరమగీతం పాడనున్నారని అన్నారు. భద్రాచల రామయ్యను దర్శించుకోవడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర కార్యదర్శి కుంజ సత్యవతి, ములుగు జిల్లా ఇంచార్జి బైరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, నియోజకవర్గ కన్వీనర్ త్రినాధరావు, నియోజకవర్గ జాయింట్ కన్వీనర్ బిట్రగుంట క్రాంతికుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శులు ఎడ్లపల్లి శ్రీనివాస్, ఎర్రం రాజు బెహరా, సీతారం నాయక్, జిల్లా కార్యదర్శులు నాగబాబు, మండల అధ్యక్షులు ములిశెట్టి రామ్మోహన్‌రావు, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ బోడ సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మంలో బిఆర్ఎస్ లీగల్ సెల్‌లోకి భారీగా చేరికలు

**-మంత్రి పువ్వాడ సమక్షంలో**

**చేరిన న్యాయవాదులు**



ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:
ఖమ్మం జిల్లా కోర్టు పరిధిలో గల పలువురు న్యాయవాదులు పెద్ద ఎత్తున బిఆర్ఎస్ లీగల్ సెల్‌లో చేరారు. శుక్రవారం మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ క్యాంపు కార్యాలయంలో జరిగిన బిఆర్ఎస్ లీగల్ సెల్ సమావేశంలో మంత్రి పువ్వాడ హాజరయ్యారు. లీగల్ సెల్ నాయకులు పోట్ల శ్రీకాంత్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జై భీం అధ్యక్షుడు ఎక్కిరాల రాంబాబుతోపాటు వారి ఆధ్వర్యంలో పలువురు న్యావాదులు పెద్ద ఎత్తున బిఆర్ఎస్ లీగల్ సెల్‌లో కొత్తగా చేరారు. పార్టీలో చేరిన వారిలో ఎం.పూర్ణిమ, తన్నీరు లలిత, కుసుమరాజు కృష్ణారావు, ప్రసాద్ యాదవ్, నవీద్ పాషా, సంపెట్ల లోకేష్, చల్లా కోటేశ్వరరావు, వడ్లమూడి వెంకటేశ్వరరావు, దరావత్ ప్రసాద్, చంద్రశేఖర్, బసిపొంగు శ్రీను, రెగల్ల రాజేష్, భుక్యా నాగేశ్వరరావు, బందారు వెంకటరమణరావు, కాంపల్లి నర్సింహారావు, చీరాల నారాయణరావు, ఎర్ర నాగరవికుమార్, లింగాల శ్రీను, కొండా వెంకటేశ్వర్లు, కొప్పుల కృష్ణ, వేల్పుల సురేష్, బురా లక్ష్మణ తదితరులు పాల్గొన్నారు. వీరందరికి మంత్రి పువ్వాడ బిఆర్ఎస్ పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి పువ్వాడ మాట్లాడుతూ.. న్యాయవాదులు న్యాయం వైపు ఉండాలని, వాస్తవాలను సమాజానికి విప్పి చెప్పాలని కోరారు. ఇప్పటికే కేసీఆర్ ప్రభుత్వం న్యాయవాదుల సంక్షేమం కోసం కార్యక్రమాలు నిర్వహిస్తుందని, భవిష్యత్‌లో న్యాయవాదుల సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ ప్రెసిడెంట్ దిరిశల కృష్ణారావు, పిపిలు పసుపులేటి శ్రీను, కొత్త వెంకటేశ్వరరావు, కొత్త వెంకటేశ్వర్లు, బిచ్చాల తిరుమలరావు తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది వేడుకలు



భద్రాచలం, ప్రభాతవార్త :
భద్రాచలం పట్టణంలో శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు మిన్నంటాయి. వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో పలు రాజకీయ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో, వివిధ సంఘాల ఆధ్వర్యంలో, యూనియన్ సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పొదెం వీరయ్య ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణమ్మ తల్లికి, మహాత్మ గాంధీ చిత్రపటాలకు పూలమాల వేసి జాతీయ పతాకావిష్కరణ చేశారు. అనంతరం తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన సోనియా గాంధీకి ఘనసత్కారంగా పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు పాల్గొన్నారు. అదేవిధంగా భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం కార్యాలయం (సీఆర్‌వో)లో కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవీ ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది వేడుకలు నిర్వహించారు. ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో రత్నకళ్యాణి ఆధ్వర్యంలో ఘనంగా రాష్ట్ర దశాబ్ది ఆవిర్భవ ఉత్సవాలను నిర్వహించారు. జాతీయ జెండా ఎగురవేసి జాతీయ గీతాలపన చేశారు. ఏఎస్పీ కార్యాలయంలో ఏఎస్పీ పరితోష్ పంకజ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి, మహాత్మగాంధీ, తెలంగాణ తల్లి చిత్రపటాలకు పూలమాల వేసి పుష్పార్చన చేసి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ శ్రీనివాస్‌యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఆర్టీవో కార్యాలయంలో ఎంవిఐ తోట తిరుపతి తివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి ఘనంగా వేడుకలను నిర్వహించారు. టీఎన్‌జీవోఎస్ కార్యాలయం నందు టీఎన్‌జీవోస్ ప్రెసిడెంట్ డెక్క నరసింహారావు, అసోసియేషన్ ప్రెసిడెంట్ కటుకూరి నాగభూషణం ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది వేడుకలు నిర్వహించారు. అదేవిధంగా బీఆర్ఎస్ పార్టీ,బిజేపీ, సీపీయం, సీపిఐ, సీపిఐ(ఎం.ఎల్) ప్రజాపంధ, తదితరులు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను నిర్వహించారు.

# తెలంగాణ అమర వీరులకు టీజేఎఫ్ ఘన నివాళి

**ప్రభుత్వ సహకారంతోనే**

**జర్నలిస్టులకు సంక్షేమాభివృద్ధి**

**ఫలాలు**

**టియుడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు**

**ఆకుతోట ఆదినారాయణ**



ఖమ్మం, జూన్ 2, ప్రభాతవార్త:
ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం ప్రాణ త్యాగాలు చేసిన అమరవీరులను గుర్తు చేసుకుంటూ తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ అధ్యక్ష, కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, చిర్రా రవిల ఆధ్వర్యంలో జర్నలిస్టుల బృంధం శుక్రవారం మయూరి సెంటర్‌లోగల అమరవీరుల స్థూపం వద్ద ఘన నివాళులు అర్పించారు. ఈ సందదర్భంగా జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం జర్నలిస్టులు పడిన కష్టాలు, చేసిన పోరాటాలు మరువలేనివన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ప్రభుత్వం, ప్రెస్ అకాడమి ఆధ్వర్యంలో జర్నలిస్టులకు ప్రత్యేక ఫండ్ ఏర్పాటుతో పాటు అనేక సంక్షేమాభివృద్ధి ఫలాలు అందుతున్నాయని అన్నారు. కరోనా విపత్కర పరిస్థితులలో ప్రభుత్వం జర్నలిస్టులకు చేసిన మేలు ఎన్నటికీ మరువలేనిదన్నారు. రెండు దశాబ్దాలుగా ఎదురు చేస్తున్న జర్నలిస్టుల ఇండ్ల స్థలాల ప్రక్రియ కూడా పూర్తి కావొస్తుందని సంతోషం వ్యక్తం చేశారు. జిల్లా ప్రధాన ప్రధాన కార్యదర్శి చిర్రా రవి, ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు గుద్దేటి రమేష్‌బాబు, కొర కొప్పుల రాంబాబు, కోశాధికారి టిక్కి గోపి, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ప్రధాన కార్యదర్శి శెట్టి రంజనీకాంత్, సహాయ కార్యదర్శి ఎస్‌కే. జానిపాషా, జిల్లా నాయకులు విజేత, ఉపేందర్, నగర ప్రధాన కార్యదర్శి అమరవు కోటేశ్వరరావు, నగర ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు యలమందల జగదీష్, జిల్లా ఉపాధ్యక్షులు సంతోష్ చక్రవర్తి, తిరువతిరావు, శ్రీనివాస్, రాజేంద్ర ప్రసాద్, ప్రెస్ క్లబ్ నేతలు ముత్యాల కోటేశ్వరరావు, జీవన్‌రెడ్డి, యూనియన్ నేతలు సాయి, పానకాలరావు, బండి కుమార్, మందుల వెంకటేశ్వర్లు,వేల్పుల నాగేశ్వరరావు, శరత్, సతీష్, రామారావు, కూరపాటి నరేష్,సుబాన్, సంతోష్, ఉపేందర్, వెంకటేష్, రోశిరెడ్డి, వెంకటరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, కుమార్, నాయుడు, సతీష్, వేణుగోపాల్, వంగూరి ఈశ్వరి,రోజా, భారతి, నల్లమోతు శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, ఎన్‌వి. పాల్గొన్నారు.




## జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన పోలీస్ కమిషనర్

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ఖమ్మం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్ వారియర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జిల్లా పోలీసులకు, ప్రజలకు, అధికారులకు తెలంగాణ రాష్ట్ర అవతరణ, దశాబ్ది ఉత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా పాత పోలీస్ కమిషనర్ డీపీఓ కార్యాలయంలో అడిషనల్ డిసిపి లా అండ్ ఆర్డర్ సుభాష్ చంద్రబోస్, పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో అడిషనల్ డిసిపి కుమారస్వామి, జాతీయ పతాకాన్ని ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ ఏఎస్పీ అవినాష్ కుమార్, ఏసీపీలు రామోజీ రమేష్, ప్రసన్నకుమార్, గణేష్, భస్వారెడ్డి, రహెమాన్, వెంకటేశ్వర్లు, వెంకటస్వామి, ఏఓ అక్తరూనీసాబేగం తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ విద్యార్థి అమరవీరులకు విప్లవ జోహార్లు: పీడీఎస్‌యు

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:
ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం లాఠీలు, తూటాలు లెక్కచేయకుండా రాష్ట్రం కోసం నీళ్ళు నిధుల నియామకాలు కోసం పోరాటాలు చేసి అమరులైన తెలంగాణ విద్యార్థి అమరవీరులకు విప్లవ జోహార్లు. శుక్రవారం పీడీఎస్‌యు ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ విద్యార్థి అమరవీరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా పిడిఎస్‌యు ఖమ్మం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఉపేందర్, మస్తాన్‌లు మాట్లాడుతూ.. నాటి తెలంగాణ ఉద్యమంలో ప్రధాన పాత్ర పోషించి అమరులైనటువంటి విద్యార్థులు ఏ ఆశల కోసం తమ నిండు ప్రాణాలను బలిగొన్నారు. తెలంగాణ ఏర్పడ్డాక రైతన్న సమస్యలు, విద్యార్థుల సమస్యలు, నిరుద్యోగ సమస్యను, మహిళ సమస్యలను పరిష్కరించకపోగా నేడు విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్న స్కాలర్ షిప్‌లు ఇవ్వలేక ప్రభుత్వ ఉద్యోగులకు ఒకటి నుంచి ఐదో తారీకు వరకు జీతాలు ఇవ్వలేక ఇబ్బందులకు గురి చేస్తున్న ప్రభుత్వం మాత్రం నేడు తెలంగాణ దశాబ్ది ఉత్సవాల పేరుతో వేల కోట్లు ఎలా ఖర్చు పెడుతుందో అర్థం కావడంలేదన్నారు. అమరుల త్యాగాలతో ఏర్పడ్డ తెలంగాణలో ఒక్క ఉద్యోగాన్ని కూడా భర్తీ చేసుకోలేని దౌర్భాగ్య పరిస్థితి ఏర్పడిందని వారన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం లాఠీలు, తూటాలు లెక్కచేయకుండా రాష్ట్రం కోసం నీళ్ళు, నిధుల నియామకాలు కోసం పోరాటాలు చేసి అమరులైన తెలంగాణ రాష్ట్ర విద్యార్థి వీరుల ఆశయాలను ముందుకు తీసుకుపోతామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యు జిల్లా ఉపాధ్యక్షులు క్రాంతి, ఆర్‌కే, చలపతి తదితరులు పాల్గొన్నారు.






## ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

కరకగూడెం,ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని మండల వ్యాప్తంగా ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా తహజీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ఉషాశారద అమరవీరులకు నివాళులర్పించారు .జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ. తొమ్మిది వసంతాలు పూర్తి చేసుకొని పదో ఏట అడుగు పెట్టింది,స్వల్పకాలంలోనే దేశ యవనిక దనదైన ముద్రవేసిన తెలంగాణ పదేళ్ల పండుగ చేసుకుంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిటి సంధ్య,ఆరైలు షేక్ హస్సేన్, రాజు, ప్రజాప్రతినిధులు,పాల్గొని దశాబ్ధి ఉత్సవలను ప్రారంభించారు.

## తెలంగాణ ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలను నెరవేర్చాలి

అశ్వాపురం,జూన్02,ప్రభాతవార్త




రాష్ట్రప్రభుత్వం ప్రజలకిచ్చిన హామీలను అమలుపరచి,వారి ఆకాంక్షలను నెరవేర్చాలని సీపీఐ ఎంఎల్ ప్రజాపంథ పార్టీ మణుగూరు సబ్‌డివిజన్ కార్యదర్శి ఆర్ మధుసూదన్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.జూన్ 2నుండి 12వరకు తెలంగాణ ప్రజల ఆకాంక్షల దీక్ష దినాలుగా నిర్వహించాలనే పార్టీ రాష్ట్రకమిటి పిలుపుమేరకు శుక్రవారం ఆయన మిట్టగూడెంలో ఉపాధి కూలీలతో తెలంగాణ ప్రజల ఆకాంక్షల దీక్షా దినం కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాటా ్లడుతూ కోటి ఆశలతో విద్యార్థులు, యువకులు, ఉద్యోగులు, సకలజనులు తెలంగాణకోసం ఉద్యమించారని,ఇంటికో ఉద్యోగం వస్తుందని ఆశపడ్డారని,విద్యారంగం కార్పోరేట్ పడకనీడ నుండి విముక్తి అవుతుందని, గిరిజనులు పోడుభూములపై హక్కులు కల్పిస్తారని ఎన్నోకలలు కన్నారని వారికలలన్నీ కల్లలుగానే మిగిలిపోయాయన్నారు. ఏకకాలంలో రైతు రుణమాఫీ చేయాలని,అర్హులందరికి ఇండ్లు మంజూరు చేయాలని, ధరణి వెబ్‌సైట్‌లోని అవకతవకలను సరిచేయాలని డిమాండ్ చేశారు.ఈ కార ్యక్రమంలో పార్టీ మండల ఆర్గనైజర్ కాంపాటి జీవన్,కె వెంకటేశ్వర్లు,నరేష్,రాములు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించిన పార్టీల నాయకులు

మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 2:

మణుగూరు మండలం పగిడేరు గ్రామంలో శుక్రవారం కమ్యూనిస్టు పార్టీ సీనియర్ ఉద్యమకారుడు పువ్వుల మల్లయ్య(103) మృతి చెందాడు. ఈ విషయం తెలిసిన వెంటనే మండలంలోని అన్ని పార్టీల రాజకీయ నాయకులు మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. మృతదేహాన్ని సందర్శించిన వారిలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్య చారి, సరెడ్డిపుల్లారెడ్డి, మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు బొలిశెట్టి నవీన్, న్యూడెమోక్రసీ నాయకులు ఆర్.మధుసూధన్‌రెడ్డి, బీఎస్‌పీ నాయకులు ఇర్ప రవి, కరుణాకర్, పాక వెంకటేశ్వర్లు, పలు పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవవేడుకలు

అశ్వాపురం,జూన్02,ప్రభాతవార్త.

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను శుక్రవారం మండల ప్రజలు ఘనంగా నిర్వహించారు. తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ ఎం.ఎ రాజు ఆధ్వర్యంలో, ఎంపీడీఓ కారా ్యలయంలో ఎంపీడీఓ వరప్రసాద్ ఆధ్వర్యంలో, పోలీస్‌స్టేషన్‌లో సీఐ చెన్నూరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో,ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్స్‌పాల్ సత్యప్రకాష్ ఆధ్వర్యంలో,బీఆర్ఎస్ కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్ ఆధ్వర్యంలో,కాంగ్రెస్ పార్టీ కారా ్యలయంలో పార్టీ మండల అధ్యక్షుడు ఓరుగంటి బిక్షమయ్య ఆధ్వర్యంలో,మొండికుంటలో తెలంగాణ జనసమితి పార్టీ జిల్లా ప్రధానకార్యదర్శి పగడాల కరుణాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో,అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో, పంచాయతీ కార్యాలయాలలో సర్పంచ్‌ల ఆధ్వర్యంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ప్రత్యేక రాష్ట్ర సాధనలో అసువులుబాసిన అమరవీరులకు




మౌనం పాటించారు.తొమ్మిదేండ్లలో రాష్ట్రం సాధించిన ప్రగతిని, అమలుచేస్తున్న సంక్షేమపథకాలను ప్రజలకు తెలియజేశారు.

**తెలంగాణ జనసమితి ఆధ్వర్యంలో ఉద్యమకారుడికి సన్మానం :** తెలంగాణ మలిదశ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించిన అక్కినపల్లి శ్రీనును శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా పార్టీ జిల్లా ప్రధానకార్యదర్శి పగడాల కరుణాకర్‌రెడ్డి మాట్లాడుతూ ఉద్యమకారులకు ఉద్యోగ,ఉపాధి రంగాలలో అవకాశాలు కల్పించాలని, పింఛన్ అందజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి సురకంటి ప్రభాకర్‌రెడ్డి,జిల్లా కోశాధికారి పిప్పళ్ళ శ్రీనివాస్,రావిడి సంజీవరెడ్డి, ఉపేందర్,వెంకటరెడ్డి,ప్రదీప్,శ్రీనివాసాచారి,ఎడ్ల వెంకటరెడ్డి,మేడేపల్లి రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# బీటీపీఎస్ కాంట్రాక్టు కార్మికుల న్యాయమైన కోరికలు పరిష్కరించాలి

**-మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 2:

భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్(బీటీపీఎస్)లో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికుల న్యాయమైన కోరికలను వెంటనే పరిష్కరించాలని ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరు మండలం దమ్మక్కపేట వద్ద బీటీపీఎస్ కాంట్రాక్టు కార్మికుల నిరవదిక సమ్మె శిబిరాన్ని సందర్శించి తమ సంపూర్ణ మద్దతు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పని భద్రత కల్పించడంతోపాటు లేబర్ యాక్టు ప్రకారం జీతాలు చెల్లించాలన్నారు. అన్ని రకాల న్యాయమైన కోరికలను కాంట్రాక్టు కార్మికులకు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్టు కార్మికుల న్యాయబద్ధమైన



సమస్యలు పరిష్కరించే వరకు వారికి అండగా ఉంటామన్నారు. తెలంగాణ రాష్ట్ర జెన్కో అధికారులు వెంటనే స్పందించి కాంట్రాక్టు కార్మికుల న్యాయమైన కోరికలు తక్షణమే అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, జిల్ల డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, అశ్వాపురం ఎంపీపీ ముత్తినేని సుజాత, మణుగూరు వైస్ ఎంపీపీ కరివేద వెంకటేశ్వరరావు, సర్పంచులు పుచ్చకాయల శంకర్, గోరంట్ల కనకయ్యా, తరుణ్‌రెడ్డి, వెంకట్రావ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# బంగారు తెలంగాణ స్వప్నాన్ని సాకారం చేసుకుందాం

**- మణుగూరు ఏరియాను అగ్రభాగన నిలపాలి**

**-రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో ఏరియా జీఎం దుర్గం రామచందర్**

మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 2:

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో తెలంగాణ రాష్ట్ర అవిర్భావదినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. తొలుత మణుగూరు ఏరియా జీఎం జీఎం దుర్గం రాంచందర్ పీవీకాలనీలోని తెలంగాణ తల్లి, ప్రొఫెసర్ జయశంకర్ సార్ విగ్రహాలకు పూలమాలవేసి నివాళి అర్పించారు. అక్కడ నుంచి నేరుగా పీవీ కాలనీ క్రాస్ రోడ్డు హన్‌మాన్ టెంపుల్ వద్ద అమరవీరుల స్థూపం వద్దకు వెళ్లి అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ పుష్పాంజలి ఘటించి నివాళిలు అర్పించారు. అక్కడి నుండి జీఎం కార్యాలయానికి చేరుకుని జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో



గత తొమ్మిది సంవత్సరాల్లో అనేక పథకాలు ప్రవేశపెట్టడంతో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి బాటలో సాగుతూ బంగారు తెలంగాణ దిశగా దూసుకుపోతుందన్నారు. తెలంగాణ స్వప్నాన్ని సాకారం చేసేందుకు ప్రత్యక్ష్యంగా, పరోక్షంగా తోడ్పాటును అందించే బాధ్యత అందరిపై ఉందన్నారు. సింగరేణి సంస్థ 2022-23 సంవత్సరంలో 67 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించిందని ఇదే స్ఫూర్తితో 2023-24 వార్షిక బొగ్గు ఉత్పత్తి అధిగమించాలని యావత్ సింగరేణిలో మణుగూరు ఏరియాను అగ్రభాగాన నిలపాలన్నారు. ఈ నెల 2నుంచి 22 వరకు 21 రోజుల పాటు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శతాబ్ధి ఉత్సవాలు నిర్వహింజడం జరుగుతుందని, అందులో భాగంగా ఈనెల 5న మణుగూరు ఏరియా భద్రాద్రి స్టేడియంతో సింగరేణి ఆధ్వర్యంలో దశాబ్ధి ఉత్సవాలు నిర్వహించనున్నట్లు ఈ కార్యక్రమానికి రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు, జిల్లా కలెక్టర్, ఎస్పీలు హాజరవుతారన్నారు. అందరూ దశాబ్ధి ఉత్సవాల్లో భాగస్వాములై విజయవంతం చేయాలని కోరారు. ఇందు కోసం భద్రాద్రి స్టేడియంను ముస్తాబు చేస్తున్నట్లు, ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్వోటూ జీఎం డి.లలిత్‌కుమార్, ఏజీఎంలు జి. నాగేశ్వరరావు, డి.వెంకటేశ్వర్లు, ఏరియా ఇంజనీర్ నర్సిరెడ్డి, ఏఎస్‌వో వెంకటరమణ, డీజీఎంలు సలగల రమేష్, అనురాధ, డివైసీఎంవో మేరీకుమారి, పర్సనల్ అధికారులు సింగు శ్రీనివాస్, వి.రామేశ్వర్‌రావు, శ్రీనివాస్, సెక్యూరిటీ అధికారి షబ్బీరుద్దీన్, టీబీజీకేఎస్ బ్రాంచి ఉపాధ్యక్షులు వి.ప్రభాకర్‌రావు, ఆయా యూనియన్ల నాయకులు, మినిస్ట్రియల్ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

# బంగారు తెలంగాణగా మలుస్తున్న ముఖ్యమంత్రి

## - రాష్ట్రఆవిర్భావ వేడుకల్లో జాతీయ జెండా ఆవిష్కరించిన ఎమ్మెల్యే

ఇల్లెందు, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర సాధనకై అన్ని వర్గాలను ఏకతాటిపై నడిపించి స్వరాష్ట్రం సాధించి పెట్టి అన్ని రంగాల్లో వెనక్కి నెట్టబడిన రాష్ట్రాన్ని ఎనిమిదేళ్లలోనే యావత్ ప్రపంచం మనవైపు చూసేలా అభివృద్ధి చేస్తూ బంగారు తెలంగాణగా ముఖ్యమంత్రి కల్వకంట్ల



చంద్రశేఖర్‌రావు మలుస్తున్నారని ఇల్లెందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఇల్లెందులోని తన క్యాంపు



కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. నీళ్లు, నిధులు, నియామకాల నినాదంతో రాష్ట్ర సాదనే ఏకైన లక్ష్యంతో ప్రాణాలను పణంగా పెట్టి కొట్లాడి తెచ్చుకున్న రాష్ట్రాన్ని బంగారు తెలంగాణగా మార్చడంలో కృషి చేస్తున్నారని కొనియాడారు. రాష్ట్ర సాధనలో అమరులైన వీరలందరికీ శిరస్సు వంచి నమస్కరిస్తున్నట్లు తెలిపారు. వారి ప్రాణత్యాగానికి విలువనిస్తూ పట్టు వదలని విక్రమార్కుడిలా రాష్ట్రం కోసం ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని కొనియాడారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్ సయ్యద్ జానీపాషా, నాయకులు పులిగండ్ల మాధవరావు, నాదెండ్ల శ్రీనివాస్‌రెడ్డి, పరుచూరి వెంకటేశ్వర్లు, పలువురు కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు. మున్సిపల్ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో మున్సిపల్ ఛైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో కమీషనర్ అంకుషావలి, పలువురు కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు. ఎంపీడీవో కార్యాలయం, తహసిల్దార్ కార్యాలయం,



పోలీస్‌స్టేషన్ తదితర ప్రభుత్వ కార్యాలయాలతో పాటు, ప్రభుత్వ, ప్రవేటు పాఠశాలల్లో జాతీయ జెండాలను ఆవిష్కరించారు. జేకే కాలనీలోని ప్రెస్‌క్లబ్‌లో సీనియర్ జర్నలిస్ట్ అన్నారపు వెంకటేశ్వర్లు జాతీయ జెండాను ఆవిష్కరించగా, ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు గుర్రం రాజేష్, ప్రధాన కార్యదర్శి సరికొండ ప్రసాద్, కోశాధికారి మాటేటి మధు తదితరులు పాల్గొన్నారు.




## సింగరేణిలో ఘనంగా రాష్ట్రఆవిర్భావ వేడుకలు

ఇల్లెందు, ప్రభాతవార్త :



సింగరేణి ఇల్లెందు ఏరియాలో రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జీఎం ఎం.షాలేమురాజు అమర వీరుల స్థూపానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెలంగాణ తల్లి, ఆఛార్య జయశంకర్ చిత్రపటాలకు పూలమాలలు వేశారు. కార్యక్రమంలో ఎస్వోటూజీఎం మల్లారపు మల్లయ్య, అధికారుల సంఘం అధ్యక్షుడు పి.శ్రీనివాస్, ఏజీఎం ఈఈ గిరిధర్‌రావు, డీజీఎం పర్సనల్ జీవీ మోహన్‌రావు, డీజీఎం ఫైనాన్స్ రామచంద్ర, క్వాలీటీ ఇంచార్జి యూసఫ్, అధికారులు ధనుంజయరెడ్డి, బాలాజీనాయుడు, వెంకటేశం, శ్రీహరి, యూనియన్ ప్రతినిధులు రంగనాథం, కె.సారయ్య, లింగాల జగన్నాథం, మాధవరెడ్డి, బాలప్రసాద్, ఎస్‌కె అబ్బాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లెందులో సోనియా చిత్రపటానికి పాలాభిషేకం

ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఇల్లెందు పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ నాయకురాలు సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. నియోజకవర్గ నాయకుడు డాక్టర్ జి.రవి ఈ సందర్భంగా మాట్లాడుతూ ఐదు దశాబ్దాలుగా ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం ఉద్యమించగా, 1200 మంది త్యాగాలను గుర్తించి ఇక ఒక్క విద్యార్థి కూడా అమరుడు కావొద్దని ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటించారని తెలిపారు. ఆంధ్ర రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ కనుమరుగై పోతుందని నిఘా వర్గాలు తెలిపినా తానిచ్చిన మాటకు కట్టుబడి రాష్ట్రం ఇచ్చారని కొనియాడారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు బాణాల శ్రీనివాసరావు, పసిక తిర్మల్, ధారావత్ కృష్ణ, బీఎన్ గోపాల్, కమల, ఆనంద్, అరవింద్‌స్వామి, ఖాదర్‌బాబు, జ్యోతి, రవి, కాసీం, పాషా, మహబూబ్‌అలి, వందన, సాయి తదితరులు పాల్గొన్నారు.

## మండల వ్యాప్తంగా జెండాఆవిష్కరణలు

టేకులపల్లి,జూన్2,ప్రభాతవార్త: మండలంలోని ప్రభుత్వ, వివిధ గ్రామాలలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా శుక్రవారం జెండా ఆవిష్కరణలు చేశారు. తహశీల్దార్ కార్యాలయంలో వీరభద్రం, మండల పరిషత్ కార్యాలయంలో యంపీటిసి భూక్య రాథ, స్థాని పోలీష్ స్టేషన్‌లో సిఐ ఇంద్రాసేనరెడ్డి ,బేతంపూడి సహాకార సంఘం అద్యక్షులు లక్కినేని సురేందర్‌రావు, కోయగూడెం



ప్రాజెక్టు కార్యాలయంలో ప్రాజెక్టు అధికారి ప్రహ్లాద్, సులానగర్ ప్రాథమిక వైద్యశాలలో వైద్యాధికారి డాక్టర్ దీనేష్ ,మండలంలోని 36 గ్రామ పంచాయతీలలో సర్పంచ్‌లు, మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు జెండా ఆవిష్కరణలు చేశారు.



ఆనంతరం పలువురు మాట్లాడారు. అనేక పోరాటాల సందర్భంగా తెలంగాణ ఏర్పడిందని అభిప్రాయ పడ్డారు. ఈ కార్యక్రమలలో ఎంపీడీవో వీరబాబు,యంపీటిసీలు,ప్రజా ప్రతినిధుల, అధికారులు, కారా ్యలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం



టేకులపల్లి, ప్రభాతవార్త: మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా సోనియాగాంధీ చిత్రపటానికి మండల అద్యక్షుడు భూక్య దేవానాయక్ ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పాలాభిషేకం నిర్వహించారు.ఆనంతరం జెండాను ఎగురవేసి ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడారు. నీళ్ల నిధులు, నియామకం అనే నినాదంతో తెలంగాణ రాష్టం ఏర్పడిన తెలంగాణ నేడు పూర్తిగా విరుద్ధంగా కె సీ ఆర్ ప్రభుత్వం ఉందని అన్నారు. జిల్లా నాయకులు బి.దళ్‌సింగ్‌నాయక్, డాక్టర్ రాంచందర్‌నాయక్,నాయకులు రసమళ్ల నరసయ్య, మండల మహిళ అద్యక్షురాలు స్వప్న, చంద్రకళ, వీసం శ్రీనివాసరావు, ఈసం ప్రసాద్, లునావత్ భద్రు, జర్పులా హాతీరాం, ఉండేటి దేవరాజ్, కిషన్, అజ్మీరా సూక్య, బిసి సెల్ అద్యక్షులు శంకర్‌గౌడ్, ఎస్టీ సెల్ అద్యక్షులు బానోత్ సరిలాల్‌నాయక్, లక్‌పతి, భూక్య ధర్మనాయక్ , ఇర్మీయ, బలేం ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

## సన్నాహక సమావేశం

టేకులపల్లి, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట అవతరణ దినోత్సవం సందర్భంగా ఈ నెల 22వరకు నిర్వహించే దశాబ్ధి ఉత్సవాల సన్నాహక సమావేశం బోడు గ్రామంలో రైతు వేదికలో ఎంపీటీసీలు, సర్పంచులు, సెక్రటరీలు, ఏఈవోలతో శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ భూక్య రాథ, బేతంపూడి సోసైటి చైర్మన్ లక్కినేని సురేందర్‌రావు, తహాశీల్ధార్ వీరభద్రం, ఎంపీడీవో వీరబాబు, ఎంపీవో గాంధీ, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## పోరాట ఫలితంగానే తెలంగాణ రాష్టం ఏర్పాటు



టేకులపల్లి,జూన్2,ప్రభాతవార్త: ఎందరో విద్యార్ధుల ప్రాణత్యాగాల పోరాట ఫలితంగానే తెలంగాణ రాష్టం ఏర్పాటు అయిందని, రాష్ట ఫలాలు అందరికీ సమానంగా అందినప్పుడే కల సహకారం అవుతుందని సీపీఐ పార్టీ జిల్లా కౌన్సిల్ సభ్యుడు గుగులోత్ రాంచందర్‌నాయక్ అన్నారు. శుక్రవారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా పార్టీ కార్యాలయంలో జెండాను ఎగురవేసి మాట్లాడారు. తెలంగాణ ఏర్పడి తోమ్మిది సంవత్సరాలు పూర్తి అయిన ప్రభుత్వం ఇచ్చిన హామిలు అమలు జరగడం లేదని ఆవి పూర్తిగా అమలు జరిగినప్పుడే నిజమైన తెలంగాణ ఫలాలు అందరికీ అందినట్టని అన్నారు. స్వరాష్టం సాధించుకున్న ఉద్యోగ నియమకాలలో విద్యార్ధులు, యువకులు, ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి వాసం భద్రయ్య, తేజావత్ లక్ష్మణ్, ఈసం నరేష్, నరేందర్, భోజ్య, శ్యాం, కన్నయ్య, చింటూ, యువరాజు, సోని, బిచ్చాలి పాల్గొన్నారు.

## నేడు రైతు దినోత్సవ వేడుకలు

కామేపల్లి, జూన్ 2 ప్రభాతవార్త: కామేపల్లి లోని రైతు వేదికతోపాటు మండల పరిధిలోని గ్రామాల్లోని రైతువేదికలు ముస్తాబు అయ్యాయి. శనివారం రైతు దినోత్సవ వేడుకలను విజయవంతంగా నిర్వహించేందుకు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో సర్వం సిద్ధం చేశారు. రైతులు,రైతుబంధు కోఆర్డినేటర్లు,ప్రజాప్రతినిధులు, అధికారులు,ఉద్యోగుల భాగస్వామ్యంతో నిర్వహణ ఏర్పాట్లను పూర్తి చేశారు.జడ్పి సిఇవో వివి అప్పారావు,ఎంపీడీవో కుడుముల విజయభాస్కర్‌రెడ్డి, తహాశీల్దార్ కోట రవికుమార్, సింగరేణి రూరల్ సీఐ నూనె వెంకటేశ్వర్లు, స్థానిక ఎస్సై అన్నం కిరణ్‌కుమార్, ఏవోబి తారాదేవిలు శుక్రవారం ఏర్పాట్లను పరిశీలించారు.

## జమ్మూ కాశ్మీర్ మాజీ ఉపముఖ్యమంత్రికి సన్మానం



ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త : జమ్ముకాశ్మీర్ మాజీ ఉప ముఖ్యమంత్రి నిర్మల్‌సింగ్‌ను ఇల్లెందు పట్టణంలో భారతీయ జనతా పార్టీ నాయకులు శుక్రవారం సత్కరించారు. ఇల్లెందు లో జరిగిన మహాసంపర్క అభియాన్ కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. నాయకులు ఘనంగా సన్మానించారు.

## ఉద్యోగాలు ఇవ్వకుండా మత్తులో ముంచుతున్న ప్రభుత్వం

ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త : రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన హామీ ప్రకారం ఇవ్వాల్సిన ఇంటికో ఉద్యోగం హామీని ఇచ్చి తొమ్మిదేళ్ల కాలంలో విఫలం అయ్యారని, రూ.3116 నిరుద్యోగ భృతి ఇస్తామని నిరుద్యోగులను మోసం చేశారని పీవైఎల్ జిల్లా కార్యదర్శి మోకాళ్ల రమేష్ విమర్శించారు. ఈనెల 5,6 తేదీల్లో ఖమ్మంలో జరిగే పీవైఎల్ మహాసభను జయప్రదం చేయాలని కోరుతూ కొల్లాపురంలో జరిగిన మండల మహాసభలో ఆయన మాట్లాడారు. ఈ సభకు మండల అధ్యక్షుడు రావూరి ఉపేందర్ అధ్యక్షత వహించగా, కార్యక్రమంలో నాయకులు కిన్నెర గోపాల్, ఊకె కల్యాణి, తెల్లం రవి, గౌని లింగస్వామి, ఇర్ప అనిల్, సంధీప్, శంకర్ పాల్గొన్నారు.

# ఆవిర్భావ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మెచ్చా

అశ్వారావుపేట రూరల్, (ప్రభాతవార్త): తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు అశ్వారావుపేటలో శుక్రవారం ఘనంగా జరిగాయి. స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు జాతీయ జెండాను ఎగురవేశారు. అదే విధంగా





స్థానిక రింగ్‌రోడ్ సెంటర్‌లో తెలంగాణ తల్లివిగ్రహం వద్ద జెండాను ఎగురవేసి తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వీటితో పాటు రెవెన్యూ కార్యాలయంలో, ఎంపిడిఓ కార్యాలయంలో, ఎంఇఓ కార్యాలయాలతో పాటు పలు కార్యాలయాల్లో, పాఠశాలల్లో, మండలంలోని పలు గ్రామ పంచాయతీల కార్యాలయాల వద్ద ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించి ప్రత్యేక రాష్ట్ర సాధనలో అశువులు బాసిన అమరులకు నివాళి అర్పించారు. ఈ



కార్యక్రమాల్లో ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి, జెడ్పీటిసి చిన్నంశెట్టి వరలక్ష్మి, బండి పుల్లారావు, సంపూర్ణ, యుఎస్ ప్రకాషరావు, చిన్నశెట్టి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# రహదారి విస్తరణ, సెంట్రల్ లైటింగ్ పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే

అశ్వారావుపేట రూరల్, (ప్రభాతవార్త): మండల కేంద్రం అశ్వారావుపేటలో రహదారి విస్తరణ, సెంట్రల్ లైటింగ్ పనులను స్థానిక ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు కొబ్బరి కాయ కొట్టి పనులు ప్రారంభించారు. పట్టణ సురదరీకరణలో భాగంగా రహదారులు విస్తరణ, సెంట్రల్ లైటింగ్ కోసం ముఖ్యమంత్రి కెసిఆర్ దృష్టికి ఎమ్మెల్యే తీసుకువెళ్ళగా రూ.23.5కోట్లు మంజూరి కావడం జరిగింది. కాగా అట్టి పనులను స్థానిక నాయకులు, అధికారులతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్దే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. సిఎం కెసిఆర్, జిల్లా



మంత్రి అజయ్‌కుమార్ నియోజకవర్గ అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తున్నారని అన్నారు. రాష్ట్రానికి ముఖద్వారమైన అశ్వారావుపేటలో ఒక్కొక్కటిగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో



ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి, జెడ్పీటిసి చిన్నంశెట్టి వరలక్ష్మి, బండి పుల్లారావు, యుఎస్ ప్రకాషరావు, సంపూర్ణ, సత్యనారాయణ, రమణ, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్‌లు పంపిణీ

అశ్వారావుపేట టౌన్, (ప్రభాతవార్త): ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు సిద్ధం చేస్తున్న పాఠ్యపుస్తకాలను, యూనిఫామ్‌లను శుక్రవారం ప్రారంభించడం జరిగింది. స్థానిక మండల విద్యావనరుల కేంద్రం వద్ద ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి చేతుల మీదుగా మెచ్చా ఆదేశాల మేరకు యూనిఫామ్‌లు విడుదల చేశారు. అనంతరం పలు పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు పుస్తకాలను, యూనిఫామ్‌లను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద విద్యార్థుల కొరకు అనేక రకాల వసతులను ఏర్పాటు చేయడానికి అధిక మొత్తంలో నిధులను విడుదల చేస్తూ విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తున్న ఏకైక ప్రభుత్వం టిఆర్ఎస్ ప్రభుత్వమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఇఓ పి కృష్ణయ్య, సిద్ధాంతపు ప్రభాకరాచార్యులు, మహబూబ్, రమేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో:



తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని టిపిసిసి సభ్యురాలు సున్నం నాగమణి ఆధ్వర్యంలో మోటర్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీ చిత్రపటానికి మండల పల్లి క్రాస్‌రోడ్డు వద్ద పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మద్దిశెట్టి సత్యప్రసాద్, చీకటి శ్రీనివాసరావు, నాగబాబు, శ్రీను, తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

బిజెపి ఆధ్వర్యంలో: తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని బిజెపి పార్టీ మండల



అధ్యక్షులు దారా నాగేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు భూక్యా ప్రసాదరావు పాల్గొని జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1200ల మంది అమరుల త్యాగ ఫలితం, కేంద్రమంత్రి సుష్మా స్వరాజ్ కాంగ్రెస్ మెడలు వంచి తెలంగాణ చిన్నమ్మగా పేరుగాంచిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉడతనేని విశ్వశ్వరరావు, బాలాజీ, లక్ష్మణరావు, నాగరాజు, రామారావు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# పోటా పోటీగా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

అన్నపురెడ్డిపల్లి, , (ప్రభాతవార్త): తెలంగాణా ఆవిర్భావ దినోత్సవ వేడుకను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండలంలో పోటాపోటీగాశుక్రవారం నిర్వహించారు. ఒక వైపు మండల కాంగ్రెస్ అధ్యక్షులు వనమా గాంధీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోనిప్రధాన సెంటర్లో సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి జాతీయ జెండాను ఎగురవేయగా, మరోవైపుమాజీ మండలాధ్యక్షులు బాణావత్ భీముడు టిపిసిసి ప్రధాన కార్యదర్శి, మాజీ శాసనసభ్యులు తాటి వెంకటేశ్వర్లుతోకలిసి దప్పువాయిద్యాలతో ర్యాలీ నిర్వహించి, మండల



కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి, సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి, జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణా ఏర్పాటుకు మూలకారణమైన సోనియాగాంధీ ఋణం తీర్చుకోవాలని పిలుపునిచ్చారు. ఇలా



కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో విడివిడిగా అవతరణ దినోత్సవ వేడుకలు నిర్వహించటంతో మరోసారి కాంగ్రెస్‌లో వర్గపోరు బహిర్గతమైంది. మండలం లోని అభిమానులు, కార్యకర్తలు అయోమయానికి గురయ్యారు. రానున్న ఎన్నికలలో పార్టీ బలోపేతానికి అందరినీ ఏకతాటిపైకి తీసుకురావాలని, వర్గాలకు అతీతంగా పార్టీగెలుపుకు నాయకులు కృషిచేయాలని వారు కోరుకుంటున్నారు.




## నేడు పచ్చి రొట్ట విత్తనాలు పంపిణీ

దమ్మపేట ఏజెన్సీ,జూన్ 2, (ప్రభాతవార్త): మండల పరిధిలోని మల్లారం రైతు వేదిక భవనంలో పచ్చిరొట్ట విత్తనాల పంపిణీ కార్యక్రమం శనివారం (నేడు) జరుగుతుందని విశాల సహకార పరపతి సంఘం అధ్యక్షులు రావు జోగేశ్వరరావు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జీలుగులు 500 క్వింటాలు, జనుము 80 క్వింటాలు, సిద్ధంగా ఉన్నాయని, జీలుగులు 30 కేజీల రూ.850, జనుములు 40 కేజీల బ్యాగ్ రూ. 1230 సబ్సీడి పోను పైన తెలిపిన రేటుకు విక్రయించబడునని తెలిపారు. విత్తనాలు కావాల్సిన రైతులు భూమి పాస్ పుస్తకం, ఆధార్ కార్డు జిరాక్స్‌లతో రైతు వేదికకు రావాలని కోరారు. రైతులందరూ ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. పచ్చిరొట్ట విత్తనాల పంపిణీ కార్యక్రమం అనంతరం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా రైతులకు భోజనాలు ఏర్పాటు చేయడం జరిగిందని రైతులు ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

## పట్టణ బిఆర్ఎస్ ఆధ్వర్యంలో దశాబ్ది ఉత్సవాలు



అశ్వారావుపేట టౌన్, జూన్ 2 (ప్రభాతవార్త): అశ్వారావుపేట పట్టణ బిఆర్ఎస్ కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక రింగ్‌రోడ్ సెంటర్‌లోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద వద్ద టౌన్ అధ్యక్షులు సత్యవరపు సంపూర్ణ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి, జెడ్పీటిసి చిన్నంశెట్టి వరలక్ష్మి, బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, ఉద్యమ నాయకులు, పార్టీ అభిమానులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పేరాయిగూడెంలో క్రికెట్ టోర్నమెంట్



అశ్వారావుపేట రూరల్, జూన్ 2 (ప్రభాతవార్త): మండల పరిధిలోని పేరాయిగూడెం గ్రామ పంచాయతీ పరిధిలో శుక్రవారం అండర్ 16 టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్‌ను ఏర్పాటు చేశారు. ఈ టోర్నమెంట్‌ను పంచాయతీ సర్పంచ్ నార్లపాటి సుమతి, నార్లపాటి శ్రీను, కట్టా శ్రీనివాసరావులు ప్రారంభించారు. స్నేహ పూర్వక వాతావరణంలో జాగ్రత్తలు పాటిస్తూ క్రికెట్ పోటీలను నిర్వహించుకోవాలని సూచించారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిక్, మౌళి, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## చిలకలగండి హుండీ ఆదాయం లెక్కింపు



అశ్వారావుపేట రూరల్, జూన్ 2 (ప్రభాతవార్త): మండల పరిధిలోని వినాయకపురం సమీపంలో వేంచేసి ఉన్న శ్రీ చిలకలగండి ముత్యాలమ్మ తల్లి ఆలయ హుండీ ఆదాయాన్ని శుక్రవారం లెక్కించడం జరిగింది. దేవాదాయ ధర్మాదాయ శాఖ కొత్తగూడెం డివిజన్ ఇన్‌స్పెక్టర్ పి బెయిల్‌సింగ్ ఆధ్వర్యంలో ది.27.04.2023 నుండి 02.06.2023 వరకూ వచ్చిన ఆదాయాన్ని లెక్కించగా రూ.98,641లు వచ్చినట్లు తెలిపారు. . ఈ కార్యక్రమంలో మేనేజర్ బి సూర్య ప్రకాష్, చైర్మన్ బిర్రం రమాదేవి, సభ్యులు అశ్విని కుమార్, నాగ మహేశ్వరావు, తెల్లం రాముడు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలు



కారేపల్లి, ప్రభాతవార్త, జూన్ 2

తెలంగాణ రాష్ట్ర ఆవిర్బావ దినోత్సవ దశాబ్ది ఉత్సవాల్లో బాగంగా వైరా శాసనసభ్యులు లావుడ్యా రాములు నాయక్ ఆదేశాల మేరకు శుక్రవారం మండల బిఆర్ఎస్ పార్టీ అద్యక్షులు పెదబోయిన ఉమాశంకర్, ప్రధాన కార్యదర్శి ఇస్లావత్ బన్సీలాల్‌ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బిఆర్ అంబేద్కర్ విగ్రహం, తెలంగాణ తల్లి విగ్రహాలకు బిఆర్ఎస్ నేతలు ర్యాలీగా వెళ్లి పూలమాలలు వేసిన అనంతరం మండల బిఆర్ఎస్ పార్టీ కార్యాయం ముందు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్బంగా పార్టీ అధ్యక్షులు ఉమాశంకర్ మాట్లాడుతూ 9 సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తూ బంగారు తెలంగాణ సాధనకు ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందన్నారు. ప్రతిపక్ష పార్టీలకు విమర్శించటానికి ఏమీ లేకపోవడంతో అభివృద్ధి పనులు చూసి ఓర్వలేక విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు. లక్షలాది మందికి సంక్షేమ పథకాలను అందజేస్తున్న ప్రభుత్వాన్ని మూడోసారి అధికారంలోకి తీసుకరావాల్సిన బాద్యత ప్రజలపై ఉందన్నారు ఈ కార్యక్రమంలో ఎంపిపి మాలోతు శకుంతల, వైస్ఎంపిపి రావూరి శ్రీనివాసరావు, సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాస్, మాజీ ఆత్మకమిటి చైర్మన్ ముత్యాల సత్యనారాయణ, మండల రైతుబంధు కన్వీనర్ ఈసాల నాగేశ్వరరావు, సంత చైర్మన్ అడ్డగోడ అయిలయ్య మండల మహిళా ఉపాధ్యక్షురాలు పప్పుల నిర్మల, బిఆర్ఎస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు బానోతు పద్మావతి, బిసి సంఘం అధ్యక్షులు పిల్లి వెంకటేశ్వర్లు, మైనార్టీ సంఘం అధ్యక్షులు షేక్ గౌస్ పాషా, ఎంపిటిసిలు మూడు జ్యోతి, భూక్యా సోనీ, సర్పంచ్‌లు ఆదినారాయణ, మాలోతు కిషోర్, బానోతు కుమార్, మొగిలి ఆదినారాయణ, బానోతు సక్రుమారు, నాయకులు అజ్మీర వీరన్న, బత్తుల శ్రీనివాసరావు, తోటకూరి రాంబాబు, వాంకుడోతు నరేష్, సోషల్ మీడియా కన్వీనర్ భూక్యా రాంకిషోర్ నాయక్, బానోతు కోటి, గుగులోతు హారు, సాయిన్ని తిరుపతయ్య, సుడిగాలి భిక్షమయ్య, నాగండ్ల సీతయ్య, జాల సాంబ, రూప్లా, బానోతు వీరన్న (చక్రం), నాగేంద్రబాబు, కారా ్యలయ ఇంచార్జి తొగర శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# సోనియాతోనే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు



కారేపల్లి, ప్రభాతవార్త, జూన్ 2

తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్ నేత సోనియాగాంధీ సహకారంతోనే ఏర్పడిందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తలారి చంద్రప్రకాష్, మహిళా రాష్ట్ర కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు పగడాల మంజులలు అన్నారు. కారేపల్లిలో గల రాజీవ్ సెంటర్ వద్ద సోనియాగాంధీ చిత్రపటానికి యువజన కాంగ్రెస్‌నేతలు, సీనియర్ నాయకులు పాలాబిషేకం చేసి జెండా ఆవిష్కరించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ 5 దశాబ్దాలుగా ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం 1200 మంది త్యాగాలను గుర్తించి తెలంగాణ రాష్ట్రంలో ఏ ఒక్క విద్యార్ధి అమరుడు కావద్దని పార్టీ తీసుకున్న నిర్ణయం మేరకు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటుకు తీర్మానం చేసారన్నారు. ఆంద్ర రాష్ట్రంలో కాంగ్రెస్ కనుమరుగు అవుతుందని నిఘా వర్గాలు హెచ్చరించినా ఇచ్చిన మాట మేరకు తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు సోనియాగాంధీ మద్దతు తెలిపారన్నారు. సోనియా దయా దాక్షిణ్యాలు లేకపోతే మరో వంద సంవత్సరాలైనా తెలంగాణ రాకపోయేదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సకల జనులు ఉద్యమిస్తే వారి ఆకాంక్ష మేరకే రాష్ట్రాన్ని ఇచ్చారన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్ష అయిన నీళ్లు, నిధులు, నియామకాలు ఆత్మగౌరవం కాంగ్రెస పాలనతోనే దక్కుతాయన్నారు. బిఆర్ఎస్‌పార్టీ లక్షకోట్లతో కాళేశ్వరం కట్టినా రాష్ట్రంలో ఒక్క ఎకరాకు సాగునీరు అందివ్వలేదని రూ. 17000 కోట్ల మిగులు బడ్జెట్‌తో గతంలో తెలంగాణ ఉంటే నేడు బిఆర్ఎస్ పార్టీ అవినీతితో రూ. 5లక్షల కోట్ల అప్పు చేసారని అరోపించారు. ఈ కార్యక్రమంలో మండల ఎస్‌టి సెల్ అధ్యక్షులు వాంకుడోతు గోపాల , సురేందర్ మణియార్, సొసైటీ డైరక్టర్ హీరాలాల్, మండల పార్టీ యువజన ఎస్‌సి సెల అధ్యక్షులు మేదర వీరప్రతాప టోనీ, షేక్ అప్సర్, ఎల్లబోయిన వెంకన్న, తదితరులు పాల్గొన్నారు

# సోనియాగాంధి చిత్రపటానికి పాలాభిషేకం



వైరా,జూన్02,ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా యుపిఏ చైర్‌పర్సన్ తెలంగాణ ప్రధాత సోనియాగాంధి చిత్రపటానికి వైరా మండల కాంగ్రేస్ కార్యాలయం నందు వైరా నియోజకవర్గ కాంగ్రేస్ నాయకులు ధరావత్ రామ్మూర్తినాయక్, టిపిసిసి కార్యదర్శి కట్ల రంగారావు, సోనియాగాంధి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం వారు ప్రసంగిస్తూ నాలుగున్నర కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షను 60 సంవత్సరాల తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ ఆంక్షను సోనియాగాంధి నెరవేర్చాలని, 2024లో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు ఇటు రాష్ట్రంలో, అటు దేశంలో కాంగ్రేస్ పార్టీని అధికారంలో తీసుకురావడం కోసం కాంగ్రేస్ పార్టీని ఆదరించాలని, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రేస్ ప్రభుత్వం ఏర్పాటు చేసి సోనియాగాంధికి బహుమతిగా అందించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైరా ఎల్‌డిఎం ఆర్సి దుంపటి నగేష్, ఖమ్మం జిల్లా కాంగ్రేస్ నాయకులు ఎండి.ముస్తఫా, కట్ల నాగరాజు, కట్ల సంతోష్, పాణ్యం భాస్కర్, గుత్తికొండ వీరబాబు, యామాల భాస్కర్, అబ్బూరి కాంతయ్య, వెంపటి రంగారావు, రేచర్ల రాముడు, రేచర్ల నాగేశ్వరరావు, ధీరావత్ రవికుమార్, రేచర్ల పుల్లయ్య, యువజన కాంగ్రేస్ నాయకులు రాజేస్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్ సంక్షేమ పథకాలు దేశంలోనే ఆదర్శంగా నిలిచాయి: ఎమ్మెల్యే



వైరా,జూన్02,ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశంలోనే ఆదర్శంగా నిలిచాయని ఎమ్మెల్యే లావుడ్యా రాములునాయక్ అనానన్నరు. వైరాలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర దశాబినద ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే రాములునాయక్ జాతీయ జెండాను ఎగరవేశారు. అనంతరం క్యాంపు కార్యాలయంలో సాంస్కృతిక కళా ప్రదర్శన నిర్వహించారు. కళా ప్రదర్శనలో ఎమ్మెల్యే రాములునాయక్ కోలాటమాడి కార్యకర్తలను ఆనందపరిచారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాములునాయక్ మాట్లాడుతూ తెలంగాణ దశాబినద ఉత్సవాలను జరుపుకోవడం ఆనందంగా ఉందని అన్నారు. ఈ ఉత్సవాలను వాడవాడలా ఘనంగా నిర్వహించాలని కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు దేశంలోనే ఆదర్శంగా నిలిచాయని, దశాబ్ది ఉత్సవాలను అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు 20 రోజులపాటు జరిపించాలని కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ పోరాట ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని బంగారు తెలంగాణగా మార్చడమే ధ్యేయంగా పనిచేస్తున్నారని ఆయన అన్నారు. పేదల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.




# అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు



కారేపల్లి, ప్రభాతవార్త, జూన్ 2

అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయని మాదారం సర్పంచ్ అజ్మీర నరేష్‌నాయక్ ఎంపిటిసి బాగం రూపా నాగేశ్వరరావులు అ న్నారు. సింగరేణి మండలం మాదారం పంచాయతీలో శుక్రవారం పంచాయతీ కార్యాలయం, అంగన్వాడీ కేంద్రాల ముందు జాతీయ జెండాను ఎగురవేసి సీ ్వట్లను పంచిపెట్టారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి 9 స ంవత్సరాల కాలంలో ఎంతో అబివృద్ధి సాధించిందని అన్నారు. పంచాయతీ లలో శ్మశాన వాటిక, హరితహారం, పల్లె ప్రగతి వంటి కార్యక్రమాలను అమలు చేస్తూ ఇతర రాష్ట్రాలకు మార్గదర్శకంగా తెలంగాణ నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బాగం వెంకట అప్పారావు, పంచాయతీ కార్యదర్శి నరేష్, కిలారి వెంకటేశ్వర్లు, గుర్రం నరసయ్య, కోయల శ్రీనివాసరావు, ఎస్ నాగేశ్వరరావు, అంగన్వాడీ టీచర్లు తుమ్మలపల్లి అనంతమ్మ, జమీలాబాను, అనూరాధ, పాల్గొన్నారు.

# నేటి నుండి రేషన్ డీలర్ల నిరవధిక సమ్మె

కారేపల్లి, ప్రభాతవార్త, జూన్ 2



రేషన్ షాపు డీలర్ల డిమాండ్లను పరిష్కరించడంలో ప్రభుత్వం స్పందించకపోవ డంతో శనివారం నుండి నిరవధిక సమ్మె చేస్తున్నట్లు సింగరేణి మండలం డీలర్ల సంఘం అధ్యక్షులు దారావత్ బద్రునాయక్, కార్యదర్శి మతిన్‌లు అన్నారు కారేపల్లిలో శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ డీలర్లకు గౌరవ వేతనం రూ. 30వేలు చెల్లించాలని రూ. 20లక్షల జీవిత భీమాను అందించాలని డిమాండ్ చేసారు. కరోనాతో మృతి చెందిన డీలర్ల కుటుంబాలకు రూ. 25లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించి ఆ కుటుంబానికి రేషన్ షాపు కేటాయించాలన్నారు. గన్నీ సంచులకు రూ. 28లు పెంచటంతోపాటు డీలర్ల కుటుంబాలకు హెల్త్ కార్డు సమకూర్చాలన్నారు గోదాముల వద్ద శాశ్వత ప్రాతిపదికన వే బ్రిడ్జిలు ఏర్పాటుచేయాలని విద్యావంతులైన వారికి శాఖాపరమైన పదోన్నతులు కల్పించాలన్నారు, గ్రామీణ ప్రాంతాలలో 800 కార్డులు, పట్టణాల్లో 1200 కార్డులు పై బడి ఉన్న షాపులను మాత్రమే విభజించాలన్నారు ప్రతి రెండేళ్లకోసారి చేపట్టే ఆథరైజేషన్ రెన్యువల్‌ను ఐదేళ్లకు పొడిగించి చలానా చార్జిలను రద్దుచేయాలన్నారు. ప్రభుత్వం సానుకూలంగా స్పందించి డీలర్ల సమస్యలను పరిష్కరించాలని కోరారు.

# మదన్‌లాల్ క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర అవతరణ దినోత్సవం

వైరా,జూన్02,ప్రభాతవార్త:

వైరాలో మాజీ ఎమ్మెల్యే బానోతు మదన్‌లాల్ క్యాంపు కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొని తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం వేడుకలు నిర్వహించారు. జాతీయ జెండాను ఎగరవేశారు. అమరవీరులకు నివాళి అర్పించారు. జూన్2 నుండి 22 వరకు జరిగే తెలంగాణ దశాబినద ఉత్సవాల్లో ప్రతిఒక్కరూ పాల్గొనాలని కెసిఆర్ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ముందుకు సాగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడూరి రామారావు, 5వ వార్డు కౌన్సిలర్ మాదినేని సునీత ప్రసాద్, సొసైటీ డైరెక్టర్ దొంతబోయిన వెంకటేశ్వర్లు, మాదినేని దుర్గాప్రసాద్, కొత్తా వెంకటేశ్వరరావు, తన్నీరు నాగేశ్వరరావు, దేవరాజ్, చింతలపూడి వెంకటేశ్వరరావు, ఆదూరి ప్రేమ్, యంద్రాతి గోపాలరావు, వల్లెపు రాము, బత్తుల లింగారావు, నల్లబోలు వెంకటరెడ్డి, శెట్టిపల్లి శ్రీనివాసరావు, కొల్లి నాగేశ్వరరావు, గుంటుపల్లి ముఖేష్, మాడుపల్లి క్రిష్ణ, ఏలూరి నర్సింహారావు, విలాసాగరం నరేష్, నారపోగు నాగరాజు, నాగరాజు, ఓంకార్, ఇలారపు వాసు, పుప్పాల అనంతరామయ్య, రంగా సత్యనారాయణ, ఏడునూతల బుచ్చిరామారావు, కారుకొండ బోస్, కొమ్ము సైదులు పాల్గొన్నారు.

# సత్తుపల్లిలో ఘనంగా రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలు





## కార్యాలయాల్లో, తెలుగుతల్లి విగ్రహం వద్ద జెండా ఆవిష్కరణ

*సత్తుపల్లి,జూన్ 02, ప్రభాతవార్త :*

తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 9 సంవత్సరాలు పూర్తి చేసుకొని 10వ సంవత్సరంలో కి అడుగిడుతున్న సందర్భంగా

రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో 21 రోజుల పాటు దశాబ్ది ఉత్సవాలు పండుగ వాతావరణంలో జరుపుకోవాలని ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వడం జరిగింది. దీనిలో భాగంగా ప్రభుత్వ కార్యాలయాలను సుందరంగా తీర్చి దిద్ది, రంగు రంగుల విద్యుత్ దీపాలతో అలంకరించి ముస్తాబు చేశారు. శుక్రవారం సత్తుపల్లిలోని ప్రభుత్వ కార్యాలయాల్లో మరియు తెలుగుతల్లి విగ్రహం, భారత రాజ్యాంగ నిర్మాత బీఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద మరియు రింగ్ సెంటర్‌లోని అమర వీరుల స్థూపాలకు విద్యుత్ దీపాలతో అలంకరించి పూల మాలలు వేసి జెండాలను ఆవిష్కరించి ఘనంగా నివాళులు అర్పించారు. మున్సిపల్ కార్యాలయంలో మహాత్మా గాంధీ విగ్రహం వద్ద మరియు 100 అడుగుల ఎత్తులో ఏర్పాటు చేసిన జాతీయ జెండా వద్ద మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, వైస్ చైర్ పర్సన్ తోట సుజలారాణి, మరియు కమిషనర్ కె. సజాతల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉత్సవాలలో కల్లూరు ఏసీపీ బొజ్జా రామానుజం హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ కూసంపూడి మహేష్, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ టి. శ్రీనివాసరావు, ఏసీపీ కార్యాలయంలో ఏసీపీ బొజ్జా రామానుజం, పోలీస్ స్టేషన్‌లో సీఐ టి. కరుణాకర్, ప్రభుత్వ హాస్పిటల్‌లో ఏరియా సూపరిండెంట్ వెంకటేశ్వర్లు, ఎక్సైజ్ కార్యాలయంలో సీఐ రాంప్రసాద్, ఎండివో కార్యాలయంలో ఎండిఓ సిహెచ్. సుభాషిణి, బ్రేక్ ఇన్స్‌పెక్టర్ కార్యాలయంలో సంగం వెంకటపుల్లయ్య, ఎంఈవో కార్యాలయంల ఎంఈఓ రాములు, గంగారం పోలీస్ బెటాలియన్‌లో కమాండెంట్ సయ్యద్ జమీల్ పాషాలు జెండాలు ఆవిష్కరించి అమర వీరులకు నివాళులు అర్పించారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో దశాబ్ది ఉత్సవాల సందర్భంగా మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పట్టణ సెక్రటరీ మల్లూరు అంకం రాజు జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కె. సుజాత, ఆత్మ కమిటీ చైర్మన్ వనమా వాసు, కౌన్సిలర్లు మట్టా ప్రసాద్, వీరపనేని రాధిక బాబి, అనీల్, గ్రాండ్ మౌలాలి, షేక్. చాంద్‌పాషా, ఎ. విజయలక్ష్మీ కృష్ణారావు, మందపాటి జ్యోతి, జాగృతి సాగర్, కో ఆప్షన్ సభ్యులు ప్రకాష్, రూత్ క్రిష్టియానా తదితరులు పాల్గొన్నారు. అనంతరం ప్రొఫెసర్ జయశంకర్ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అలాగే మండలంలోని పలు పంచాయతీలో కొత్తూరు, గౌరిగూడెం, కాకర్లపల్లి, ఎస్ఎస్‌పాలెం, బేతుపల్లి, గంగారం, పాకలగూడెం, రేజర్ల, కిష్టారం సర్పంచ్‌లు ఒగ్గు విజయలక్ష్మీ శ్రీనివాసరెడ్డి, మందపాటి ముత్తరెడ్డి, కంచర్ల రమాదేవి నాగేశ్వరరావు, తుమ్మూరు సరస్వతి దామోదర్‌రెడ్డి, పాకలపాటి శ్రీనివాసరావు, మందపాటి శ్రీనివాసరెడ్డి, దుగ్గిరాల వాణి రవి, సీఐ జక్కుల రమేష్, చెట్టుమాల రేణుకా ఈశ్వర్ తదితర గ్రామాలలో సర్పంచ్‌లు పంచాయతీ కార్యాలయాలకు విద్యుత్ దీపాలను అలంకరించి జెండాలను ఆవిష్కరించారు. ప్రొ॥ జయశంకర్, అమర అమర వీరుల చిత్ర పటాలకు పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.




## సింగరేణిలో జెండా ఆవిష్కరించిన జీఎం

*సత్తుపల్లి,జూన్ 02, ప్రభాతవార్త :*



తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా సత్తుపల్లి సింగరేణి గెస్ట్‌హౌస్ నందు కొత్త గూడెం ఏరియా జనరల్ మేనేజర్ జక్కం రమేష్ జెండా ఆవిష్కరించి అమర వీరుల చిత్ర పటాలకు ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సాధించుకొని 9 సంవత్సరాల కాలంలో రాష్ట్రంతోపాటు సింగరేణి ఎంతో అభివృద్ధి పథంలో సీఎం కేసీఆర్ మరియు సీఎండి ఎం. శ్రీధర్‌లు నడిపించారని ఈ సందదర్భంగా జీఎం రమేష్ అన్నారు. 2 నుంచి 22 వరకు నిర్వహించే దశాబ్ది ఉత్సవాలలో భాగంగా సింగరేణి జీఎం క్యాంపు కార్యాలయం నుంచి జేవీఆర్ డిగ్రీ కళాశాల గ్రౌండ్ వరకు ఈ నెల 5వ తేదీన తెలంగాణ సాంస్కృతి ఉట్టి పడేలా తెలంగాణ రన్ ఉంటుందని ఈ కార్యక్రమానికి కార్మికులు, ఉద్యోగులు పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ ఉత్సవాల సందదర్భంగా జేవీఆర్, కిష్టారం ఓపెన్ కాస్టులలో ప్రాజెక్ట అధికారులు ఎస్. వెంకటాచారి, ఎంవి. నర్సింహారావులు జెండా ఆవిష్కరించి అమర వీరులకు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జీఎం రమేష్‌తో పాటు టిబిజికెఎస్ నాయకులు ఎండి. రజాక్, ఏఐటియుసీ వీరస్వామి, ఆల్ బర్ట్ (ఐన్‌టియుసీ), ఆంజనేయులు (హెచ్ఎంఎస్), విజయగిరి శ్రీనివాస్ (సీఐటియు), ఎన్. రవి (బిఎంఎస్), ఎస్ఓటూ జీఎం కోటిరెడ్డి, ఏరియా ఇంజనీర్ రఘురామ్‌రెడ్డి, అధికారులు, సామ్యేలు సుధాకర్, సదానందం, రమణారెడ్డి, సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ రమణారెడ్డి, సింగరేణి ఉద్యోగులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా రాష్ట్ర అవతరణ వేడుకలు

## పట్టణంలో డాక్టర్ మట్టా ఆధ్వర్యంలో భారీ మోటార్ సైకిళ్ల ర్యాలీ

*సత్తుపల్లి,జూన్ 02, ప్రభాతవార్త :*

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ దయ వల్ల వచ్చిన ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం వచ్చి 9 ఏళ్లు పూర్తయిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ దయానంద్ ఆధ్వర్యంలో శుక్రవారం ఆయన కార్యాలయంలో జెండా ఆవిష్కరించి అమర వీరులకు ఘనంగా నివాళులు అర్పించారు. అనంతర సోనియా గాంధీ చిత్ర పటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మన పోరాటాల ఫలితంగా తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియా గాంధీ



పేరు నిలబెట్టుకోవాలంటే రానున్న కాలంలో కాంగ్రెస్ పార్టీని గెలిపించుకొని తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పదంలో నడిపించుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం పట్టణంలోని ఎంఆర్ గార్డెన్ నుండి కాంగ్రెస్ నేత డా. మట్టా దయానంద్ దంపతులు రాగమయి, మాజీ ఖమ్మం జిల్లా సీనియర్ నాయకులు, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ నున్నా రామకృష్ణ, బీసీ సంఘం జిల్లా అ ధ్యక్షులు ఎన్. శ్రీనివాస్, సొసైటీ ఉపాధ్యక్షులు జి. చెన్నారావు, నియోజకవర్గం లోని పలు మండలాల నుండి హాజరైన నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో కార్లు, ఆటోలు, మోటార్ సైకిళ్లతో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ బస్టాండ్ సెంటర్‌లోని రింగ్ సెంటర్ వద్దకు చేరుకొని అమర వీరుల స్థూపానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. పోస్టాఫీస్ వద్ద ఉన్న డా. బీఆర్. అం బేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పాలేరు కాంగ్రెస్ పార్టీ నాయకురాలు మాధవిరెడ్డి, భీమిరెడ్డి సుబ్బారెడ్డి, నియోజవర్గంలో పలు మండలాల నుంచి వచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## వెన్నవల్లిలో పాడి రైతులకు అవగాహన



*కల్లూరు, జూన్ 02, ప్రభాతవార్త*

కల్లూరు మండల పరిధిలోని వెన్నవల్లి గ్రామంలో కృష్ణ మిల్క్ యూనియన్ ఆధ్వర్యంలో పాడి రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణ మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు మాట్లాడుతూ పాలు పోసే రైతులకు లీటర్‌కు అధిక ధర చెల్లించటం, పశు సంచార వైద్య సౌకర్యం కల్పించడం, సబ్సిడిపై ఎద ఇంజక్షన్లు అందించడం, పశువులకు దాన, గడ్డి విత్తనాలు, నత్తల గోలీలు, పాలకేంద్రమునకు పాలు పోసే రైతుల కుటుంబాలకు కళ్యాణమస్తు, క్షీరబంధు తదితర పథకాలు ఉచితంగా అందజేయటం జరుగుతుందని తెలిపారు. పాడి రైతులకు ఆరోగ్యభీమా, గేదెలకు భీమా చేయటం, పాలు పితుకు యంత్రాలు సబ్సిడిపై అందజేయటం లాంటి పథకాలు సబ్సిడిపై కృష్ణ మిల్క్ యూనియన్ వారి ఆధ్వర్యంలో రైతులకు అందజేయటం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు సత్యనారాయణ, సూపర్‌వైజర్ సాంబశివమూర్తి, రూట్ సూపర్‌వైజర్ ప్రసాద్, వేతన కార్యదర్శి శేషయ్య, పాడి రైతులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ అధికారంలోకి రావాలి

## అవతరణ వేడుకలలో మాజీ మంత్రి సంభాని

*సత్తుపల్లి,జూన్ 02, ప్రభాతవార్త :*

రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు సత్తుపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో టిపిసీసీ ఉపాధ్యక్షులు, మాజీ మంత్రి సంభాని చంద్ర శేఖర్ జాతీయ పతాకావిష్కరణ చేసి తెలంగాణ తల్లి సోనియాగాంధీ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రం కోసం ఎంతో మంది యువకులు బలిదానాలకు సోనియా గాంధీ చలించిపోయి ఎన్ని ఇబ్బందులు ఎదురైనా ఇచ్చిన మాట తప్పకుండా, రాష్ట్రంలో కాంగ్రెస్ దెబ్బ తింటుందని తెలిసినా, తెలంగాణ ప్రజల మనో భావాలను గౌరవిస్తూ 2014 ఫిబ్రవరిలో తెలంగాణ ఏర్పాటుకు బిల్లు పార్లమెంట్‌లో ప్రవేశపెట్టారని అన్నారు. అనంతరం 2014 జూన్ 2వ తేదీన దేశంలో 29వ రాష్ట్రంగా తెలంగాణ అవతరించిందని ఈ ఘనత కాంగ్రెస్ నేత సోనియా గాంధీకే దక్కుతుందని సంభాని అన్నారు. రాష్ట్రం కోసం పోరాడిన ఎందరో యువకులు మరియు అమర వీరుల ఆశయాలు నెరవేరాలంటే రాష్ట్రంలో మరియు కేంద్రంలో కాంగ్రెను గెలింపించుకోవాలని ఈ సందర్భంగా మాజీ మంత్రి సంభాని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి పట్టణ మరియు మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొర్రపాటి సాల్మన్ రాజు, శివ వేణు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోళ్ల అప్పారావు, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు తోట రాజేష్, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పుచ్చకాయల సోమిరెడ్డి, పీసీసీ



సభ్యులు మనోహర్‌రెడ్డి, వేంసూరు, కల్లూరు, పెనుబల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు కె. చంద్రశేఖర్‌రెడ్డి, టి. దుర్గాప్రసాద్, సిహెచ్. రాజబాబు, మహిళా కాంగ్రెస్ నాయకురాలు కృష్ణ కుమారి, రేజర్ల సర్పంచ్ జక్కుల ప్రభాకర్, కాంగ్రెస్ నాయకులు రాయల కోటేశ్వరరావు, పొదిలి శ్రీనివాస్, వర్కింగ్ ప్రె సిడెంట్ కాలం కృష్ణ, ఆలావత్ వెంకటేశ్వర్లు, నియోజకవర్గంలోని పలు మండలాల నుంచి హాజరైన పలు మండలాల కార్యకర్తలు , అభిమానులు పాల్గొన్నారు.

## ఐదో తరగతిలో ప్రవేశాలకు చివరి తేది 10

*కల్లూరు, జూన్ 02, ప్రభాతవార్త*



ఐదో తరగతిలో 2023-24 సంవత్సరానికి గాను ఐదో తరగతిలో ప్రవేశాలకు జూన్ 10వ తేది ఆఖరి తేది అని అర్హత పరీక్షలో ఉత్తీర్ణత సాధించి సీట్లు వచ్చిన వారందరూ పదో తేదీలోపు అర్హత సర్టిఫికేట్లతో జాయిన్ కావాలని విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ శ్రీలత కోరారు. లేని పక్షంలో సీట్లు రద్దవుతాయని ఆమె తెలిపారు. కావున విద్యార్థుల తల్లిదండ్రులు గమనించి వెంటనే అర్హత సర్టిఫికేట్లన్నీ అందించాలని కోరారు.

# ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

*నేలకొండపల్లి, జూన్ 2 ప్రభాతవార్త:*
తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవంతో పాటు దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని శుక్రవారం నేలకొండపలి ్ల నందు వివిద ప్రభుత్వ, ప్రయివేట్ కార్యాలయాలు, సంస్దల



లోను రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ స ందర్భంగా జాతీయ త్రివర్ణ పతాకాల ఆవిష్కరణలు వేడుకగా జరిగాయి. నేలకొండపల్లి లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, మండల పరిషత్ కార్యాలయం నందు ఎంపిపి వజ్జా రమ్య, మండల తహసీల్దార్ కార్యాలయం వద్ద



తహసీల్దార్ దార ప్రసాదు, స్దానిక వ్యవసాయ మార్కెట్ కార్యాలయం నందు వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ నంబూరి శాంత జాతీయ పతాకాలను ఎగురవేసారు. అలాగే, నేలకొండపల్లి మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో గ్రామ సర్పంచ్ రాయపూడి నవీన్ జాతీయ పతాకాన్ని ఎగుర వేసారు. పోలీస్ స్టేషన్‌లో ఎస్సై జి.స్రవంతి, ప్రొహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్‌లో సిఐ విజయేందర్ జాతీయ పతాకాన్ని ఎగురవేసారు. అలాగే, సబ్‌ట్రెజరరీ, ప్రభుత్వ హస్పిటల్, ఎన్ఎస్పి సబ్‌డివిజన్ కార్యాలయంల వద్ద సంభందిత అధికారులు జాతీయ పతాకాలను ఎగురవేసారు. అంతేకాక, నేలకొండపల్లి, పైనంపల్లి, నాచేపల్లి, చెన్నారం, బోదులబండ పిఏసిఎస్‌ల వద్ద ఆయా సొసైటీల చైర్మన్‌లు కోటి సైదారెడ్డి, డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, తన్నీరు సత్యనారాయణ, వందనపు నాగేశ్వరరావు, అనంతు కాశయ్య, కొరట్లగూడెం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ బచ్చలకూరి జ్యోతి, ఆచార్లగూడెం





గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఆగ్రామ సర్పంచ్ రేగూరి శ్రావణ్‌కుమార్‌లు జాతీయ జండాలను ఎగుర వేసారు. అలాగే, వివిద బ్యాంక్‌లు, పలు స్వచ్చంద సంస్దల ఆధ్వర్యంలో జాతీయ త్రివ ర్ణ పతాకాలను ఎగుర వేసారు. అనంతరం అందరికి మిఠాయిలను పంపిణీ చేసారు.

# సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం

*నేలకొండపల్లి, జూన్ 2 ప్రభాతవార్త:*
తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవంను పురస్కరించుకుని శుక్రవారం నేలకొండపలి ్ల నందు కాంగ్రేస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర అవతరణ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్దానిక మండల కాంగ్రేస్ పార్టీ కార్యాలయం నందు జాతీయ జండాను మండల మహిళా కాంగ్రేస్ అధ్యక్షురాలు, కొరట్లగూడెం ఎంపిటిసి మెంబర్ రేగూరి వాసవి ఎగురవేసారు. అలాగే, తెలంగాణ రాష్ట్రంను ఇచ్చిన దేవత సోనియాగాంధీ అంటూ కొరట్లగూడెం ఎంపిటిసి మెంబర్ రేగూరి వాసవి, నేలకొండపల్లి-2 ఎంపిటిసి మెంబర్ దోసపాటి



కల్పనలు సోనియాగాంధీ చిత్రపటంకు పాలాభిషేకం చేసారు. అనంతరం, 5వందల మంది పేదలకు కొరట్లగూడెం ఎంపిటిసి మెంబర్ రేగూరి వాసవి పులిహర పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో కాంగ్రేస్ సేవాదళ్ పాలేరు నియోజకవర్గం కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు, మండల కాంగ్రేస్ నాయకులు జెర్రిపోతుల



సత్యనారాయణ, ఆరెకట్ల గురవయ్య, రేగూరి హనుమంతరావు, జిల్లపల్లి నాగేశ్వరరావు, జంగం లక్ష్మినారాయణ, చిట్టూరి అచ్చయ్య, వడ్డే జగన్, హృషికేష్ , తోళ్ళ బుచ్చాలు, మాగం సైదులు, పగిడికత్తుల సుదర్శన్, యాతాకుల శ్రీనాథ్ , మార్తి కోటి తదితరులు పాల్గొన్నారు.

# కామేపల్లిలో రాష్ట్రా అవతరణ దినోత్సవ వేడుకలు







*కామేపల్లి, జూన్ 2 ప్రభాతవార్త:*
తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను కామేపల్లిలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. వేడుకలను పురస్కరించుకుని జాతీయ పతాకాలను ఆవిష్కరించి వేడుకల విశిష్టతను వివరించారు. ప్రజలకు స్వీట్లను పంపిణీ చేశారు. తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ కోట రవికుమార్, ఎంపిడివో కార్యాలయంలో వైఎస్ ఎంపిపి అజ్మీర విజయలక్ష్మి, వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏవో బి. తారాదేవి, పంచాయతీ కార్యాలయంలో ఉపసర్పంచ్ అజ్మీర అర్జున్, పిహెచ్‌సిలో డాక్టర్ జి. శిరిష, గ్రంధాలయంలో లైబ్రేరియన్ ఎస్. లలితకుమారి, కామేపల్లి హరిజనవాడ అంగన్‌వాడి కేంద్రంలో అంగన్‌వాడి టీచర్ పిడమర్తి ఉపేంద్రమ్మ, గోపాలపురం ప్రభు త్వ ప్రాధమిక పాఠశాలలో హెచ్‌ఎం మస్తాన్, సొసైటీ కార్యాలయంలో చైర్మెన్ తీర్థాల చిదంబరరావు జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. ఈ వేడుకల్లో ఎంపిడివో కుడుముల విజయ భాస్కరరెడ్డి, ఎంపివో జివిఎస్, ఎపివో అద్దంకి శ్రీరాణి, మండలరైతుబంధు కో ఆర్డినేటర్ అంతోటి అచ్చయ్య, అజ్మీర రాందాసు నాయక్, ఆర్‌లు మౌనిక, అక్బర్ అలీ, పంచాయతీ కార్యదర్శి పెంద్ర అనిల్‌కుమార్, పంచాయతీ పాలకవర్గ సభ్యులు రాయల లక్ష్మీయ్య, కన్నమాల వెంకన్న, అజ్మీరరాజు, భూక్యా లాలు, హెచ్ఇవో బి. దూప్ సింగ్, హెచ్‌ఎం రత్నకిరణ్, గండమాల చందర్ రావు, కన్నమాల రాంబాబు, రామళ్ల రాంమూర్తి, జర్పల రమేష్, సీనియర్ జర్నలిస్ట్ కోటగిరి రాము, ప్రముఖ సామాజిక వేత్త చిలుముల రమేష్, మిషన్‌భగీరథ సిబ్బంది కనికరపు వినయ్, కనికరపు సంపత్, అజ్మీరా మాన్‌సింగ్, అజ్మీరా సుశీలభాయి తదితరులు పాల్గొన్నారు. మండల వ్యాప్తంగా రాష్ట్రా అవతరణ దినోత్సవ వేడుకలను కన్నుల పండుగగా నిర్వహించారు.

## విజయవంతమైన కంటి వెలుగు

*దమ్మపేట, జూన్ 2 ప్రభాతవార్త:*
మండల పరిధిలోని పట్వారిగూడెం ప్రాధమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో నిర్వహించిన కంటి వెలుగు కార్యక్రమం విజయవంతమైందని ఆరోగ్యశాఖ పేర్కొంది. మెడికల్ ఆఫీసర్ డాక్టర్ దివాకర్, కంటి వెలుగు డాక్టర్ హృదయ్



దొర, పిఎంఒ సుఫియన్ అలీ, డిఇఒ వాణి, సూపర్‌వైజర్ సత్యనారాయణ, బషీరుద్దీన్‌ల పర్యవేక్షణలో పిహెచ్‌సి పరిధిలో కంటి వెలుగు కార్యక్రమాలు నిర్వహించారు. జనవరి 19న ప్రారంభించిన క్యాంప్‌లను 95 రోజుల పాటు నిర్వహించగా 11980 స్క్రీనింగ్ పరీక్షలు చేసినట్లు తెలిపారు.




## లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో అన్నదానం

*వైరా, జూన్02, ప్రభాతవార్త:*
లయన్స్‌క్లబ్ ఆఫ్ వైరా వారి ఆధ్వర్యంలో లగడపాటి సూర్యం ప్రధమ వర్ధంతి సందర్భంగా వారి కుమారుడు లగడపాటి ప్రభాకర్‌రావు వారి తండ్రి జ్ఞాపకార్ధం పురస్కరించుకొని వైరా ఆర్‌టిసి బస్టాండ్ నందు మీల్స్ ఆన్ వీల్స్ ప్రోగ్రాం క్రింద సుమారు 150 మందికి భోజనాలు అందించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు చింతోజు నాగేశ్వరరావు, పిడిజి డాక్టర్ కాపా మురళీకృష్ణ, రీజినల్ సెక్రటరీ పెనుగొండ ఉపేందర్‌రావు, డాక్టర్ భూమాత కృష్ణమూర్తి, మాదినేని సునీత, జి. రామకృష్ణ, చెరుకూరి శ్రీనివాసరావు, కోల్ల రాంబాబు, రాయల కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.



## మున్సిపాలిటీలో రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు



*వైరా, జూన్02, ప్రభాతవార్త:*
వైరా మున్సిపాలిటీ ఆఫీస్ నందు తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వైరా మున్సిపాల్ చైర్మన్ సూతకాని జైపాల్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జైపాల్ మాట్లాడుతూ ఎందరో త్యాగదనుల మరెందరో విద్యార్ధి అమరవీరరుల త్యాగాలతో తెలంగాణ ప్రజల చిరకాల వాంచ నెరవేరిందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైరా మున్సిపాల్ కమీషనర్ పితాని వెంకటేశ్వర్లు, వార్డు కౌన్సిలర్లు మాదినేని సునీత, లక్ష్మీబాయి, గుడిపూడి సురేష్, మున్సిపాల్ సిబ్బంది, మెప్మా తదితరులు పాల్గొన్నారు.

## ఇందును ఆశీర్వదించిన మదన్‌లాల్



*వైరా, జూన్02, ప్రభాతవార్త:*
ద్వారకానగర్‌లో మూడుముంతల శ్రీను, క్రిష్ణకఉమారి దంపతుల కూతురు వివాహ వేడుకకు వచ్చిన మాజీ శాసనసభ్యులు బానోతు మదన్ లాల్ నూతన వధువును ఇందును ఆశీర్వదించారు. ఆశీర్వదించిన వారిలో బోళ్ళ గంగారావు, మాదినేని దుర్గాప్రసాద్, కొత్తా వెంకటేశ్వరరావు, తన్నీరు నాగేశ్వరరావు, కిలారు కిరణ్‌కుమార్, తోటకూర వీరబాబు, బత్తుల లింగారావు, వల్లెపు రాము, పుప్పాల అనంతరామయ్య, నల్ల మోతు లక్ష్మీనారాయణ, యండ్రాతి గోపాలరావు, ప్రవీణ్ పాల్గొన్నారు.

## ఘనంగా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

*అన్నపురెడ్డిపల్లి, జూన్ 02 , ప్రభాతవార్త*
మండల వ్యాప్తంగా తెలంగాణా ఆవిర్భావ దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. తహశీల్దార్‌కార్యాలయంలో భద్రకాళి, మండల పరిషత్ కార్యాలయంలో యం.పి.పి సున్నం లలిత, ఐ.కే.పి, పోలీస్ స్టేషన్, రైతువేదిక, పి.హెచ్.సి, పంచాయతీ కార్యాలయాలలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. తెలంగాణా రాష్టసాధనకు కృషి చేసి అసువులు బాసిన అమర వీరులకు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమాలలో యం.పి.డి.ఓఅన్నపూర్ణ, వైద్యాధికారి తన్మయి, యస్ఐ షాహిన, వైస్ యంపిపి రామారావు, పలువురు అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# అన్ని రంగాల్లో దూసుకెళ్తున్నాం

**-మణుగూరులో తెలంగాణ తల్లికి పూల మాల వేసిన ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా**



**మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 2:** అన్ని రంగాల్లో తెలంగాణ రాష్ట్రం దూసుకెళ్తుందని అభివృద్ధి సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం అని, అనేక పోరాటాలు, త్యాగాలు, బలిదానాలతో పోరాడి సాధించుకున్న తెలంగాణలో సీఎం కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధిలో దేశానికే ఆదర్శమని ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన శుక్రవారం తెలంగాణ రాష్ట్ర అవరతణ దినోత్సవ వేడుకల్లో భాగంగా మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరించారు. అనంతరం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సెంటర్‌లో తెలంగాణ తల్లి విగ్రహానికి పూల మాల వేసి తెలంగాణ రాష్ట్ర దశాబ్ధి ఉత్సవాల్లో భాగంగా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అనతి కాలంలోనే దృడమైన పునాదులతో అభివృద్ధిని అగ్రభాగాన నిలుపుకున్నందుకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నాటి ఉద్యమ నినాదాలను ఒకొక్కటిగా అమలు చేస్తుందన్నారు. ఈ నెల 2 నుండి 22 వరకు 21 రోజుల పాటు రాష్ట్ర అవతరణ దశాబ్ధి ఉత్సవాలు పినపాక నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించనున్నట్లు, ప్రభుత్వ విజయాలు గ్రామ గ్రామాన ఇంటింటికి తీసుకెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు, పీఏసీఎస్ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, మండల, పట్టణ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ముత్యం బాబు, అడపా అప్పారావు, బొలిశెట్టి నవీన్‌బాబు, వట్టం రాంబాబు, మండల పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



## ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

**-జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి శుభాకాంక్షలు తెలిపిన మంత్రి పువ్వాడ**

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:** రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఖమ్మం జిల్లా కేంద్రంలో ఘనంగా జరిగాయి. విడీఓస్ క్యాంపు కార్యాలయంలో క్యాంప్ కార్యాలయం జాతీయ జెండాను ఆవిష్కరించారు. బైపాస్ రోడ్‌లోని తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మయూరి సెంటర్‌లోని అమరవీరుల స్థూపం వద్ద అమరవీరులకు అంజలి ఘటించారు. అనంతరం జిల్లా కలెక్టరేట్ నందు జాతీయ పథకాన్ని ఆవిష్కరించి, పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

## స్వేఛ్చాయుత తెలంగాణ ఆవిష్కరించబడాలి : కూనంనేని

**కొత్తగూడెం టౌన్, జూన్ 2 – ప్రభాతవార్త:** కేంద్రంలోని మోడీ నేతృత్వంలో జరుగుతున్న పాలన రాచరిక వ్యవస్థను తలపిస్తోందని, పార్ల మెంట్ ప్రారంభోత్సవం సందర్భంగా ప్రధాని మోడీ రాజదండం ప్రదర్శించి దేశాన్ని రాచరిక వ్యవస్థ రాబోతోందన్న సంకేతాలను పరోక్షంగా బహిర్గతం చేశారని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఆవిర్భావ ఉత్సవాలను సీపీఐ జిల్లా కార్యాలయం శేషగిరిభవన్‌లో నిర్వహించారు. అనంతరం తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పించారు. స్వేచ్ఛాయువతమైన తెలం గాణ ఆవిష్కరించబడాలని అన్నారు. కార్య క్రమంలో సాబీర్‌పాషా, గుత్తుల సత్యనారాయణ, వై. శ్రీనివాస్‌రెడ్డి, జమలయ్య, రత్నకుమారి, ఫహీం, నునావత్ గోవిందు, ఖయ్యూం, నాగయ్య, సుగుణ, భాగ్యలక్ష్మీ, ధనలక్ష్మీ, షాహీన్, బాజోజు రవి పాల్గొన్నారు.

## ప్రజాస్వామిక తెలంగాణ కోసం పోరాడాలి




**-ప్రజాపంధా రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు**

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:** దశాబ్ది ఉత్సవాల పేట రాజీకీయ లబ్ది పొందేందుకు కేసీఆర్ ఆడుతున్న నాటకాలకు తెలంగాణ ప్రజలు విశ్వసించరని ప్రజా ఆకాంక్షలు ఉద్యమాన్ని అడ్డుపెట్టుకొని అధికా రాన్ని చేపట్టిన కేసీఆర్. అప్రజాస్వామిక పాలనతో ప్రజలను హింసిస్తున్నారని, దీనిపై ప్రనజాస్వామ్యవాదులు పోరాడాలని సిపిఐ(ఎంఎల్) ప్రజా పంధా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.రంగారావు పిలుపునిచ్చారు. జూన్ 2 ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఖమ్మం మయూరి సెంటర్‌లో గల అమరవీరులకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేసీఆర్ భజన చేయించుకోవడం తప్ప ఆత్మగౌరవం గురించి, అవకాశాల గురించి, ఆకాంక్షల గురించి అడిగితే నిర్బంధాన్ని ప్రయోగిస్తున్నారని ఆయన అన్నారు. కేసీఆర్‌కు తగిన బుద్ధి చెప్పే రోజు దగ్గర్లోనే ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, జిల్లా కార్యదర్శి గోకినపల్లి వెంకటేశ్వర్లు, నాయకులు ఆవుల వెంకటేశ్వర్లు, శివలింగం, మలిది నాగేశ్వరరావు, సివై పుల్లయ్య, జి.రామయ్య, ఆవుల అశోక్, శిరోమణి, ఝాన్సీ, మంగతాయ్, కే.శ్రీను, ఆజాద్, చందు, రాకేష్, సత్తార్ పాల్గొన్నారు.

## ఎస్పీ కార్యాలయంలో తెలంగాణ ఆవిర్భావ వేడుకలు

**- జాతీయ జెండా ఎగురవేసిన ఎస్పీ**



**కొత్తగూడెం క్రైం, జూన్ 2 – ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు జిల్లా ఎస్పీ కార్యాలయంలో శుక్రవారం ఘనంగా జరిగాయి. ఎస్పీ వినీత్ పాల్గొని జాతీయ జెండాను ఎగురవేశారు. పోలీసులు, సిబ్బందికి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఎందరో ప్రాణత్యాగ ఫలితం ద్వారా సాధించుకున్న తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపించేందుకు ప్రతీ ఒక్కరూ తమ బాధ్యతను పోషించాలని అన్నారు. శాంతియుత వాతావరణం ఉన్నప్పుడే సమాజ అభివృద్ధి వేగవంతం అవుతుందని అన్నారు. సంఘ విద్రోహక శక్తుల పట్ల కఠినంగా ఉంటూ సాధారణ ప్రజల్లో భరోసా కల్పిస్తూ స్నేహపూర్వకంగా పనిచేస్తూ ఎలాంటి వివక్ష లేకుండా ప్రజలందరికీ ఒకే రకమైన సేవలు అందిస్తున్నామని అన్నారు.

తెలంగాణ సాధించుకునన తర్వాత దేశంలోనే నంబర్‌వన్ స్థానంలో నిలుస్తూ అధునాతన సాంకేతికతను ఉపయోగిస్తూ ఫ్రెండ్లీ పోలీసింగ్‌లో భాగంగా ప్రజలకు అత్యంత దగ్గరగా చేరవవుతూ తెలంగాణ రాష్ట్ర పోలీసులు నేరాలను నిరోధిస్తూ చేదిస్తూ ఎన్నో విజయాలను సాధించడం జరిగిందని అన్నారు.

ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ టి.సాయి మనోహర్, భద్రాచలం ఏఎస్పీ పరితోష్ పంజక్, కొత్తగూడెం డీఎస్పీ రెహమాన్, పాల్వంచ డీఎస్పీ వెంకటేష్, ఇల్లెందు డీఎస్పీ రమణమూర్తి, మణుగూరు డీఎస్పీ రాఘవేందర్‌రావు, సీఐలు, ఆర్ఐలు, ఎస్సైలు, కార్యాలయం ఏవో వెంకటేశ్వర్లు, ఎస్బీ సీఐ సర్వయ్య తదితరులు పాల్గొన్నారు.

వార్త
విలేకరులు కావలెను
ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో అనుభవం కలిగిన విలేకరులు కావలెను.
అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత
ఖమ్మం జిల్లా :
కొణిజర్ల, ఇల్లందు టౌన్
కూసుమంచి, ఏన్కూర్
సంప్రదించాల్సిన చిరునామా
జె.వెంకటరత్నం
రీజినల్ మేనేజర్
సెల్: 8008003364